జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 04 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 358 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్ర మాసము , ఫల్గుణం, తిథి: ప్రథమ - 16:51:39 వరకు నక్షత్రం: పూర్వఫల్గుణి - 07:39:41 వరకు కరణం: కౌలవ - 16:51:39 వరకు, తైతిల - 28:54:46 వరకు పక్షం: కృష్ణ యోగంధృతి - 08:51:39 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మూడు వారాల్లోగా ఇబ్రహింపట్నం మున్సిపల్ ఎన్నిక

**రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి 3(ప్రజాజ్యోతి): ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక పక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు

మిగతా1 2లో..

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

**వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు**

హైదరాబాద,మార్చి3(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు

మిగతా 2లో..



## పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న
# పశ్చిమాసియా

ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

బహ్రాయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసంచేసిన ఇరాన్


అమెజాన్ డేటా సెంటర్‌లపై డ్రోన్ దాడి: ధృవీకరించిన అమెజాన్

టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబులతో దాడి

**కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతం!**

టెహ్రాన్,మార్చి 3(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్

మిగతా 2లో..



## హర్మూజ్ జలసంధి మూసివేత

### ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం

టెహ్రాన్,మార్చి3(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హోర్ముజ్ జలసంధి ని మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్

మిగతా 2లో..

## ఇరాన్ చర్చల ప్రతిపాదన

**తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు**

**ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య**

**ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి**

న్యూయార్క్,మార్చి 3(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలకు

మిగతా 2లో..

## ప్రజలకు పాలనను మరింత..
# చేరువ చేయాలి
## ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

- విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన
- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి
- సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు
- సాంకేతికతతో అనర్హులను తక్షణమే గుర్తించాలి
- మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి
- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే
- కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు





హైదరాబాద్,మార్చి 3(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన

మిగతా 12లో..

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

- ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం
- సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత
- నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు



న్యూఢిల్లీ,మార్చి 3(ప్రజాజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా

మిగతా 12లో..

## పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

**వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ సంప్రదింపులు**

న్యూఢిల్లీ,మార్చి 3(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు భారత్‌కు చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ పరిణామాల నడుమ ఒమన్, కువైట్, ఖతార్ పాలకులతో

మిగతా 12లో..

## కుటుంబ కలహాలు

**ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య**

భువనగిరి,మార్చి3(ప్రజాజ్యోతి): కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్,

మిగతా 12లో..

## తెలంగాణలో అప్పు చేయకుండా
# పూటగడవని స్థితి

- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్,మార్చి 3(ప్రజాజ్యోతి): అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి

మిగతా 12లో..

# రాజ్యసభకు నితిన్ నబిన్

**బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి**

**మొత్తం 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ**

న్యూఢిల్లీ,మార్చి 3(ప్రజాజ్యోతి): ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు.




బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్, - అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్, -ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ, -హర్యానా నుంచి సంజయ్ భాటియా, ఒడిశా నుంచి

మిగతా 12లో..

## రాజ్యసభ రేసులో నలుగురు బీసీ నేతలు

**ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్**

హైదరాబాద్,మార్చి 3(ప్రజాజ్యోతి): రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ

మిగతా 2లో..

# సంపాదకీయం

## హార్మూజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు !

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్మూజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది. ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్మూజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్మూజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్‌జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్మూజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్మూజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్మూజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

## రాజ్యసభ రేసులో నలుగురు బీసీ నేతలు

మొదటిపేజీ తరువాయి..



అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న
# పశ్చిమాసియా

మొదటిపేజీ తరువాయి..

భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే



సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్టక్చ్రరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది.

అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బెస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టా÷-గ్గ÷ట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ క్రమంలో అక్కడి అమెజాన్ డేటా సెంటర్‌లపై డ్రోన్ దాడులు జరిగినట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ధ్రువీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని తమ రెండు డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయని అమెజాన్ పేర్కొంది. దీంతో పశ్చిమాసియాలోని కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ సర్వీసుల్లో అంతరాయం కలిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలో జరిగిన దాడి వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో ఉద్యోగులు ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం గురించి సంస్థ స్పష్టం చేయలేదు. సర్వీసుల పునరుద్ధరణకు తమ సిబ్బంది స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పింది. సర్వీసుల్లో అంతరాయం కారణంగా ప్రభావితమైన వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకొని.. ఇతర ప్రాంతాల్లోని అమెజాన్ సర్వీసులకు మారాలని సూచించింది.

# హార్మూజ్ జలసంధి మూసివేత

మొదటిపేజీ తరువాయి..

రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్.. ప్రపంచ ఇంధనానికి జీవనాడి వంటిది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదోవంతు రవాణా అవుతోంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయం అయినా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజ లాడిస్తుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంతటి కీలకమైన జలసంధి మూసుకుపోతే.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. కాగా.. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే హోర్ముజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. డేటా అండ్ అనలిటిక్స్ సంస్థ కెప్లర్ గణాంకాల ప్రకారం.. సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఇప్పటికే ఈ హోర్ముజ్ నుంచి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ తూర్పువైపున 60 ట్యాంకర్లు వేచిచూస్తున్నాయి. ఇదిలాఉంటే, ఫిబ్రవరి మధ్యలో సైనిక విన్యాసాల కోసం జలసంధిలో కొంతభాగాన్ని ఇరాన్ మూసివేయగా.. అప్పుడు చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.



# విద్యుత్ వినియోగంలో అరుదైన మైలురాయి

## వేసవి ప్రారంభంలోనే 18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్
## పటిష్ట విద్యుత్ విధానం అవలంబించడంతోనే సాధ్యం

హైదరాబాద్,మార్చి 3(ప్రజాజ్యోతి): వేసవి మొదలై అప్పుడే ఎండలు ముదురుతున్నాయి. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 11:01 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. వేసవి కాలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న తరుణంలో, ఇంతటి భారీ స్థాయిలో విద్యుత్ అవసరం ఏర్పడినప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అంతరాయం కూడా లేకుండా సరఫరాను కొనసాగించి రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ సమర్థతను చాటుకున్నాయి. గతేడాది మార్చిలో నమోదైన 15,623 మెగావాట్ల రికార్డును, అలాగే గత నెలలో నమోదైన గణాంకాలను ఈ కొత్త రికార్డు వెనక్కి నెట్టేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధి, ఐటీ రంగ విస్తరణతో పాటు ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి అవసరాల కోసం రైతాంగం మోటార్లను పెద్ద ఎత్తున



వినియోగిస్తుండటం, పట్టణ ప్రాంతాల్లో ఏసీల వాడకం పెరగడం వంటి అంశాలు విద్యుత్ వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చాయి. భౌగోళికంగా చిన్న రాష్ట్రమైనప్పటికీ, విద్యుత్ డిమాండ్ విషయంలో తెలంగాణ ఇప్పుడు రాజస్థాన్ , మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతోంది. పంజాబ్, హర్యానా వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉండటం ఇక్కడి ఆర్థిక పురోగతికి నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చారిత్రాత్మక ఘనతపై ఉప ముఖ్యమంత్రి , ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయి డిమాండ్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేసిన ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులను , సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రం ఎంతటి భారీ డిమాండ్‌నైనా తట్టుకునేలా సబ్-స్టేషన్ల పటిష్ఠత, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ 19,000 మెగావాట్లను దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, దానికి తగినట్లుగా 'సమ్మర్ యాక్షన్ ప్లాన్'తో ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## మూడు వారాల్లోగా ఇబ్రహింపట్నం మున్సిపల్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ-మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

## ఇరాన్ చర్చల ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి..

సిద్ధమని ఇరాన్ నేతలు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంతోపాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలన్నీ తుడిచిపెట్టుకుపోయినట్టు తెలిపారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో వచ్చిన ఓ కథనాన్ని ట్రంప్ ఖండించారు. ఆ పత్రిక అభిప్రాయంతో ఏకీభవించడం లేదన్నారు. అమెరికా ఆయుధ నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఎక్కువ కాలం యుద్ధం కొనసాగితే అవి నిండుకునే ప్రమాదం ఉందన్న వార్తలను అధ్యక్షుడు తోసిపుచ్చారు. మధ్యస్థ, ఉన్నతస్థాయి ఆయుధాలు అపరిమిత సంఖ్యలో ఉన్నాయని, అవి చాలా శక్తిమంతమైనవన్నారు. ఇరాన్‌తో ఘర్షణల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమవద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని పోస్టు పెట్టారు. విజయవంతంగా ఎప్పటికీ యుద్ధం చేస్తూనే ఉండగలమని రాసుకొచ్చారు. అమెరికా కోసం ఉన్నతశ్రేణి ఆయుధాలను ఇతర దేశాల్లో కూడా



నిల్వ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన ఆయుధాల నిల్వలను సరిగా నిర్వహించలేదని, ఉక్రెయిన్‌కు భారీఎత్తున అధునాతన ఆయుధాలను పంపారని విమర్శించారు. 'అదృష్టవశాత్తూ నా తొలివిడత పాలనలోనే మిలిటరీని మెరుగుపర్చాను. అమెరికా వద్ద నిల్వలు భారీ విజయాలు సాధించేంతగా ఉన్నాయి' అని తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. ఇరాన్‌పై దాడుల గురించి కాంగ్రెస్ (అమెరికా చట్టసభలు)కు ట్రంప్ అధికారికంగా వెల్లడించారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దేశ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు అధ్యక్షుడు సమర్థించుకున్నారు. అలాగే రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాము ఇప్పటివరకు పెద్ద దాడులే చేయలేదని వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగ జీవితాల్లో హోలీఎన్నడు?



మంచిర్యాల, 3, మార్చి (ప్రజాజ్యోతి) : సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సుదీర్ఘ కాలంగా తమ జీవితాలను నలుపుమయమైన బొగ్గు గనుల్లో గడిపారు, రక్తాన్ని చెమటగా మార్చి దేశ ప్రజలకు వెలుగులు నింపారు, అయితే, పని చేసిన కాలమంతా రంగుల కలగా మిగిలిపోయి, పదవి విరమణ తర్వాత మాత్రం వారి జీవితాలు చీకటి రంగుల్లోనే నలిగిపోతున్నాయని, సింగరేణి విశ్రాంత ఉద్యోగ జీవితాల్లో హోలీఎన్నడు? అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక అవసరాలను కూడా తీర్చలేని పెన్షన్, ఆరోగ్య సమస్యలను అధిగమించలేని సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు, కుటుంబ భారం–ఇవన్నీ కలిసి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో రంగుల పండుగ హోలీని జరుపుకునే స్థితిని దూరం చేస్తున్నాయి. సాధారణంగా ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆశిస్తాడు. కానీ బొగ్గు గని విశ్రాంత ఉద్యోగుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని ఆయన అన్నారు. పెన్షన్ పెంపు, అపరిమిత వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, బొగ్గు యాజమాన్యాలకు ఎన్నో విన్నపాలు చేసినా, ఇప్పటికీ స్పష్టమైన ప్రతిపాదనలు కనిపించడం లేదన్నారు. ఈ నిర్లక్ష్యంతో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో హోలీ పండుగ కూడా నల్లటి చీకటి రంగుతోనే నిండిపోయిందని విమర్శించారు. కాబట్టి వారి బ్రతుకుల్లో నిజమైన రంగులు వెదజల్లాలంటే ప్రభుత్వాలు, బొగ్గు సంస్థ యాజమాన్యాలు ముందుకు రావాలని కోరారు. కరువు భత్యంతో కూడిన గౌరవప్రదమైన పెన్షన్, అపరిమిత వైద్య సౌకర్యాలు కల్పించినప్పుడే సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో నిజమైన హోలీ వస్తుందని ఆళవందార్ వేణు మాధవ్ స్పష్టం చేశారు.

# ఎలక్ట్రికల్, మెకానికల్ ట్రైనింగ్ ఫోర్‌మెన్ (ఇంటర్నల్) ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వాలి

**– తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)**




మంచిర్యాల, 3 మార్చి (ప్రజా జ్యోతి) : సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి ఎలక్ట్రికల్, మెకానికల్ ట్రైనింగ్ ఫోర్‌మెన్ (ఇంటర్నల్) ఉద్యోగులు ఒక సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి ఇప్పటికే మూడు నుండి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ పోస్టింగ్‌లు ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున వారికి అలాగే సీనియర్ ఫోర్‌మెన్‌లకు సీనియార్టీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించి వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఇంటర్నల్ ఎలక్ట్రీషన్ల నుంచి ఎలక్ట్రికల్ చార్జ్ హ్యాండ్ పరీక్షలో ఉత్తీర్ణులై మూడు నెలలు గడిచినా పోస్టింగ్‌లు ఇవ్వకపోవడం వల్ల వారికి ఆర్థిక నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. కావున వీరితో పాటు సీనియర్ ఎలక్ట్రికల్ చార్జ్ హ్యాండ్‌లకు ఎలాంటి అదనపు సర్వీస్ నిబంధనలు విధించకుండా, సీనియార్టీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించి అందరికీ తక్షణమే పోస్టింగ్‌లు ఇవ్వాలని సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



మంచిర్యాల, 3, మార్చి (ప్రజాజ్యోతి) : హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా హోలీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్,ఏ ఎస్ ఓ విజయ్ కుమార్ తో పాటు ఇతర ఉన్నతాధికారులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా, భేదభావాలకు తావులేకుండా అందరూ కలసి జరుపుకునే పండుగ హోలీ అని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా హోలీ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా కార్మికులు, అధికారులు, ప్రజలందరి జీవితాలు రంగులమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోడే సుధాకర్‌తో పాటు బ్రాంచి నాయకులు పెరుక సదానందం, వెంకటరెడ్డి, సిరికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవు ఆకలి తీర్చిన శ్రీనివాస్





బోథ్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి) : బోథ్ మండల కేంద్రానికి చెందిన కత్తూరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ ఆవు ఆకలితో అలమటిస్తూ తన కిరాణా షాపు వద్దకు రావడంతో ఆ ఆవు ఆకలి తీర్చి తన మానవత్వాన్ని చాటుకున్నా రు. అటుగా వెళుతున్న ప్రజా జ్యోతి ఆ దృశ్యాన్ని తన కెమెరాలో బంధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసును ప్రజా జ్యోతి పలకరించగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తన కిరాణా షాపు వద్దకు గోమాత వస్తుందని తెలిపారు. అలాగే ఆవుకు పలు రకాల ఆహార గింజలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా తమ కుటుంబం గోమాతను లక్ష్మీదేవిగా భావించి ఎల్లప్పుడూ పూజిస్తామని తెలిపారు. అంతేకాకుండా తన భార్య శ్రీకృష్ణుని భక్తురాలని ఆవులంటే తమకు ప్రాణమని వాటి పట్ల తమ భక్తిని ఏదో ఒక రూపంగా చాటుకుంటున్నట్లుగా తెలిపారు. ఆవు అమ్మ తర్వాత అమ్మ అని అటువంటి గోమాతను పూజించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లుగా చెప్పారు

# మార్చి 7న జరిగే మహా విజ్ఞాపన సభను విజయవంతం చేయాలి

**డిఎస్సి 2003 పాత పెన్షన్ పోరాట సమితి పిలుపు**



మంచిర్యాల, 3, మార్చి (ప్రజా జ్యోతి) : డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు న్యాయంగా అమలు చేయవలసిన పాత పెన్షన్ విధానం కోసం ఈ నెల 7న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే మహా విజ్ఞాపన సభకు జిల్లాలోని డీఎస్సీ 2003 ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని డీఎస్సీ 2003 పాత పెన్షన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి రమేష్, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి సంబు సురేందర్‌లు పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని స్థానిక బాలుర పాఠశాలలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నియామకాలు సాంకేతిక కారణాల వల్ల సుమారు రెండు సంవత్సరాలు ఆలస్యంగా చేపట్టారని తెలిపారు. ఆ మధ్య కాలంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సీపీస్ ) పేరిట కొత్త పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెమో నంబర్ 57 విడుదల చేసి, సాంకేతిక కారణాల వల్ల నియామకాలు ఆలస్యమైన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని స్పష్టంగా సూచించిందని తెలిపారు. ఇదే అంశంపై రాష్ట్ర హైకోర్టు కూడా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు అమలు జరగకపోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన వారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ గోడును ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో మహా విజ్ఞాపన సభ పేరుతో హైదరాబాద్‌లో ఈ సమావేశంను నిర్వహిస్తున్నామని, దీనికి డీఎస్సీ 2003 ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు భారతి అశోక్, మహేష్, రాజ వర్ధన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

**రంగుల మయంగా మారిన మంచిర్యాల జిల్లా కేంద్రం, కోల్‌బెల్ట్ ప్రాంతాలు**



మంచిర్యాల, మార్చి 3 (ప్రజా జ్యోతి) : హోలీ పండుగ సందర్భంగా మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రం, కోల్‌బెల్ట్ ప్రాంతాలు రంగుల సంబరాలతో అంబరాన్ని అంటాయి. చిన్న--పెద్ద, ముసలి--ముతక అనే తేడా లేకుండా ప్రజలంతా ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని వీధులు రంగుల చల్లకోవడంతో ఇంద్రధనస్సును తలపించాయి. వివిధ రంగుల పొడులను చల్లుకోవడంతో పాటు కొంతమంది యువకులు సరదాగా టమాటాలు, కోడిగుడ్లను కూడా ఉపయోగించారు. యువత, మహిళలు, చిన్నారులు గులాబీ, పసుపు వంటి రంగులతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. "హోలీ హోలీ... రంగ హోలీ" అంటూ పాటలు పాడుతూ నృత్యాలతో సంబరాలను మరింత ఉత్సాహభరితం చేశారు. మంచిర్యాల జిల్లాలోని కోల్‌బెల్ట్ ప్రాంతం శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికవాడల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం సెలవుదినం ప్రకటించడంతో ఇంటిల్లిపాదీ రంగుల పండుగను సందడిగా కొనసాగించారు. ఇదే సమయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు



ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు చల్లుకున్నారు.

**చంద్రగ్రహణం ఎఫెక్ట్... మధ్యాహ్నం లోపే హోలీ :** చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట లోపే హోలీ పండుగను ముగించాలని ప్రముఖ పురోహితులు సూచించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు చంద్రగ్రహణం ఏర్పడుతుందని, ఈలోపే పండుగలు ముగించి భోజనాలు కూడా ఒంటిగంటలోపే పూర్తిచేయాలని తెలిపారు. గ్రహణం అనంతరం సాయంత్రం 7 గంటల తర్వాత స్నానాలు చేసి భోజనం చేయాలని సూచించారు. గ్రహణ సమయంలో గర్భిణులు, పుబ్బ నక్షత్రం, సింహరాశి వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మొత్తంగా ప్రజలు ఉదయం పూటే హోలీ పండుగను ఘనంగా జరుపుకొని, సాయంత్రం వేళ చంద్రగ్రహణ నియమాలను పాటించారు.

# జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

- జరుపుకున్న పోలీసు బాస్లతో సహా అధికారులు, సిబ్బంది
- జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల







ఖానాపూర్ మార్చి 3 (ప్రజా జ్యోతి) :

నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పోలీస్ బాస్ లతో సహా హోలీ వేడుకలను తారతమ్య భేదం లేకుండా సిబ్బందితో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి రంగులు చల్లుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పరస్పర స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్.ఐ లు, సిబ్బంది తదితరులు ఆనందంగా హోలి పండుగను సమిష్టిగా జరుపుకొని జిల్లాలో శాంతిభద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులను కోరారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా హోలీ

- రంగులు వేసుకుని ఆనందో త్సాహాలు మధ్య నృత్యాలు చేసిన యువత
- హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఎస్పీలు
- వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి) : ఆదిలాబాద్ జిల్లాలో హోలీ సంబరాలు అంబరాన్నంటా యి. చిన్న, పెద్ద, ఆడ,మగ త దితర తారతమ్య బేదాలు లే కుండా వైభవంగా ఆనందోత్సా హాల మధ్య ఘనంగా జరుపు కున్నారు. ముఖ్యంగాయువతీ యువకులు కేరింతలు వేస్తూ రంగులు పోసుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సహా ల మధ్య గడిపారు. చిన్న పిల్లలు తెల్లవారుజాము నుంచే ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ హోలీ సంబరాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కూ డా పాలుపంచుకున్నారు. అ దిలాబాదులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహా జన్ వారి వారి సిబ్బందితో క లిసి హోలీ సంబరాలు జరు పు కోగా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లు కూడా ఈ హోలీ సంబరాల్లో పాల్గొని నాయకులు, కార్యకర్త లు మధ్య ఉత్సాహాన్ని నిం పారు. రంగులు పూసుకుని ఆనందోత్సాహాల మధ్య సం బరాలు జరుపుకున్నారు.



**బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో హోలీ సంబరాలు :** బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో హోలీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో మాజీమంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జో గు రామన్న పాల్గొని బి ఆర్ ఎ స్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తూ ఉ త్సాహాన్ని నింపారు. జిల్లా పా ర్టీ కార్యాలయానికి వచ్చిన కా ర్యకర్తలను మాజీ మంత్రి జో గు రామన్న ఆలింగనం చేసు కుంటూ రంగులు పూసి పండ గ శుభాకాంక్షలు తెలియజేశా రు. ప్రతి ఒక్కరు ఆనందోత్సా హాల మధ్య పండగను జరు పుకుంటూ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు చోటు ఇ వ్వకుండా పండగల ప్రశాం తంగా ఆనందోత్సాహాల మ ధ్య జరుపుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నా యకులు మెట్టు ప్రహ్లాద్, సం తోష్, ధమ్మపాల్, కొండ గణే ష్, పందిరి భూమన్న , అశోక్ స్వామి,తదితరులు పాల్గొన్నా రు. హోలీ సంబరాలలో ఆదిలా బాద్ జిల్లా పోలీసు యంత్రాం గం : దేశవ్యాప్తంగా హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జి ల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యం లో జిల్లా పోలీసుల సమ క్షంలో అంగరంగ వైభవంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, పిఓ ఐటిడిఏ యువ రాజ్ మర్మట్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి మౌనిక ఐపిఎస్, ఆ దిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీనివాస్, పోలీస్ అ ధికారులు ఒకరి మీద ఒకరు రంగులు చల్లుతూ హోలీ పం దుగను జరుపుకున్నారు. ఒక రినొకరు మిఠాయిలు తినిపిం చుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





# మంచిర్యాల డంప్ యార్డులో చెత్తకు నిప్పు



మంచిర్యాల, 3, మార్చి (ప్రజా జ్యోతి) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని తోళ్ల వాగు వద్ద ఉన్న డంపింగ్ చెత్తకు నిప్పు అంటుకుంది. దీంతో సమీపంలోని కాలనీలకు దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సుధమల హరికృష్ణ సంఘటన స్థలాన్ని దర్శించి వెంటనే అగ్నిమాపక శాఖను సమాచారం ఇచ్చి మున్సిపల్ నీటి ట్యాంకర్ల ద్వారా మంటలు ఆర్పించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

# 2వ వార్డులో డ్రైనేజ్ పనుల ప్రారంభం



రామకృష్ణాపూర్,మార్చి 3 (ప్రజా జ్యోతి): క్యాతనపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు జ్యోతినగర్‌లో రూ.4 లక్షలతో సీసీ డ్రైనేజ్ కాలువ పనులు ప్రారంభమయ్యాయి. చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో చేపట్టిన ఈ పనులకు కౌన్సిలర్ పుల్లూరి తిరుమల కళ్యాణ్ కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిప్పల్ కోటి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహం ధ్వంసం

- నిందితుని గుర్తించి అదుపులోకి తీసుకున్న భీమ్పూర్ పోలీసులు
- ప్రజలు పుకార్లను నమ్మవద్దు
- భీంపూర్ మండలం, పిప్పల్ కోటి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహం ధ్వంసం చేసిన మతిస్థిమితం లేని వ్యక్తి
- జైనథ్ సిఐ జి శ్రావణ్



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి) : భీంపూర్ మండలం పిప్పల్ కోటి గ్రామంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వం సం చేశారు. ఈ ఘటన గ్రా మంలో దహనం లా వ్యాపించడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఎట్టకేలకు నిందితున్ని పట్టు కోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకు న్నారు. విగ్రహం ను ధ్వంసం చేసిన వ్యక్తి మతి స్థిమితం లే ని వ్యక్తి గా పోలీసులు గుర్తిం చారు. మంగళ వారం ఉద యం 10:30 గంటలకు భీం పూర్ మండలం పిప్పలకోటి గ్రామంలోని పెద్దమ్మ దేవాల యంలో ఉన్న విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కింద పడే సి రెండు చేతులను విరగ గొ ట్టినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు స్వీకరించి న భీంపూర్ పోలీసులు ఎస్సై విక్రం వెంటనే సంఘటనా స్థ లానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.స్థానికుల వాంగ్మూలాల ఆధారంగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని గుర్తించారు. వి గ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి పిట్ల చిరంజీవి ం/శీ అశోక్ అ ని గుర్తించారు. ఇతను గత 5 సంవత్సరాలుగా మతి స్థిమి తం లేక వైద్య చికిత్స పొందు తున్నట్లు విచారణలో వెల్ల డైంది. శనివారం రోజు పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహాన్ని ధ్వంసం చేసి బయటకు వ స్తుండగా కొంతమంది వ్యక్తు లు చూసినట్లు తెలిసింది.ప్ర స్తుతం నిందితుడిని అదుపు లోకి తీసుకుని తదుపరి చట్ట పరమైన చర్యలు చేపడు తు న్నట్లు తెలిపారు. ప్రజలు సం యమనం పాటించాలని, పు కార్లని నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి సందేహాలను జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ ఎస్ఐ విక్రమ్ పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు.. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో సోషల్ మీడియా వేదికల ద్వారా అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ దరావత్ జానకి హెచ్చరించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, వర్గాల మధ్య అపోహలు లేదా ఉద్రిక్తతలు కలిగించేలా పోస్టులు, వీడియోలు, కామెంట్లు చేయడం




చట్టరీత్యా శిక్షార్హమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, నిర్ధారించని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోషల్ మీడియా పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతోందని, చట్టాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, సామాజిక ఐక్యతను పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అసత్య ప్రచారం లేదా అనుచిత పోస్టులు గమనించినట్లయితే జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం అందించాలని సూచించారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

## స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తా....

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 03 (ప్రజా జ్యోతి) వేసవికాలంలోనీటి ఎద్దడి లేకుండా కృషి చేయడంతో పాటు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్





వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుఅనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహ.అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహ.తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేకుండా బ్లాస్టింగ్..!

### - రైతుల పంటలకు నష్టం! ఏ ఎస్ ఆర్ క్రషర్‌పై దర్యాప్తు సీ ఐ నాగార్జున

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో మరోసారి అనుమతుల్లేకుండా బ్లాస్టింగ్ ఘటన కలకలం రేపింది. బ్లాస్టింగ్ కారణంగా రాళ్లు ఎగిరి వ్యవసాయ పొలాలపై




పడటంతో పంటలు దెబ్బతిన్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. సీ ఐ నాగార్జున, ఎస్ఐ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 02 రాత్రి సుమారు 08:30 గంటల సమయంలో మిడ్జిల్ మండల పరిధిలోని చేదుగట్టు తండాకు చెందిన కోద్రవత్ శంకర్, బైరంపల్లి నుండి వాల్య తండాకు వెళ్తున్న సమయంలో వాల తండా సమీపంలో ఉన్న ఏ ఎస్ ఆర్ క్రషర్ వద్ద పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహించిన ఈ బ్లాస్టింగ్ వల్ల భారీ రాళ్లు ఎగిరి సమీపంలోని వ్యవసాయ పొలాలపై పడ్డాయని, దీనివల్ల పంటలకు నష్టం వాటిల్లిందని శంకర్ ఫిర్యాదు చేశారు. స్థానిక రైతులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి చర్యలు ప్రాణాపాయం కలిగించే అవకాశముందని పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు సంబంధిత అధికార యంత్రాంగం ఏ ఎస్ ఆర్ క్రషర్‌పై దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించింది. బ్లాస్టింగ్‌కు అవసరమైన అనుమతులు తీసుకున్నారా? భద్రతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గ్రామస్తులు మాత్రం అనుమతులు లేకుండా జరుగుతున్న బ్లాస్టింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం : శవాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ఆగ్రహం

### "ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే" – బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉంచిన శవాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటన అత్యంత దారుణమని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్



మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటన స్థలాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే దుస్థితి జడ్చర్లలో 100 పడకల ఆసుపత్రి పరిధిలో మార్చురీ గది నిర్మాణం పూర్తై ఏడాదిన్నర కావస్తున్నప్పటికీ ప్రభుత్వం దానిని ప్రారంభించకపోవడమే ఈ దారుణానికి కారణమని ఆయన విమర్శించారు. అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకం చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సౌకర్యాల లేమి తీవ్ర సమస్య ప్రస్తుతం మార్చురీలో ఫ్రీజర్ సదుపాయం, భద్రతా సిబ్బంది వంటి కనీస వసతులు కూడా లేవని తెలిపారు. "ప్రజా పాలన"లోనే ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని మండిపడ్డారు. ఆసుపత్రి భద్రతా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి లోనైందని పేర్కొన్నారు. గతంలో రేవంత్ రెడ్డి జడ్చర్ల ఆసుపత్రిలో జనరేటర్ లేదని ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం ఆయన సొంత జిల్లాలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఆరోగ్య శాఖ ఇన్‌చార్జ్ బాధ్యతలు ఉన్న ప్రాంతంలోనే ఈ ఘటన జరగడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను 100 శాతం బలోపేతం చేసి, పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని సూచించారు. కేవలం అధికారులను బలిపశువులను చేయకుండా, ప్రభుత్వం మొత్తం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లాలో షీ టీమ్స్‌తో మహిళలు, బాలికలకు భద్రత కట్టుదిట్టం

### - వేధింపులపై కఠిన చర్యలు – 20 ఫిర్యాదులు, 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినులకు సంపూర్ణ భద్రత కల్పించేందుకు షీ టీమ్స్ బృందాలు నిరంతరం కృషి చేస్తున్నాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. విద్యాసంస్థలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్ సిబ్బంది సివిల్ డ్రస్‌లో నిత్యం నిఘా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఫిబ్రవరిలో కఠిన చర్యలు ఫిబ్రవరి నెలలో జిల్లాలో మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం 20 ఫిర్యాదులు అందగా, అందులో 4 కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. 14 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని చర్యలు తీసుకోగా, 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అదనంగా 6 ఈ–పెట్టి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 12 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలోని 70 హాట్‌స్పాట్ ప్రాంతాలను సందర్శించి నిఘా నిర్వహించినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అవగాహన జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల్లో షీ టీమ్స్ బృందాలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.గోప్యతకు హామీ – భవిష్యత్తును నిర్మించుకోవాలని, ప్రతి ఒక్కరి రక్షణ కోసం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. విద్యాసంస్థల వద్ద




వెంటనే ఫిర్యాదు చేయాలిమహిళల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయబడిందని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు. ఎవరైనా రోడ్డుపై అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, వేధింపులకు పాల్పడినా వెంటనే డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365కు సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థినులు, మహిళలు తమ విద్యపై దృష్టి సారించి మరియు రద్దీ ప్రదేశాలలో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గుడ్ టచ్–బ్యాడ్ టచ్, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా వినియోగం, మానవ అక్రమ రవాణా, సెల్ఫ్ డిఫెన్స్, మహిళా–బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, బాలికలు షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## వనపర్తిలో కాంగ్రెస్ జయధ్వజం

- మరోసారి ఓటర్లను ఆకర్షించిన మేఘా మార్క్
- పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నాయకత్వానికి ప్రజల మద్దతు

వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు అధికార రాజకీయాల్లో కీలక మలుపు తిప్పాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రెండు మున్సిపాలిటీలలోనూ స్పష్టమైన ఆధిక్యంతో



విజయం సాధించారు. ఈ విజయానికి ప్రధాన కారణంగా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో నెలకొల్పిన అనుబంధాన్ని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అభ్యర్థులు వరుస విజయాలు నమోదు చేయడం గమనార్హం. ప్రతి వార్డులోనూ స్పష్టమైన మెజార్టీతో గెలవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతం, పారదర్శక పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు ఫలితాల్లో ప్రతిఫలించాయని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధే ప్రధాన అజెండా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే "అభివృద్ధే మా లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి



సరఫరా, ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య సంస్కరణలు వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. మున్సిపాలిటీలలో ప్రాథమిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని హామీ ఇవ్వడం ఓటర్లలో విశ్వాసాన్ని పెంచింది. మహిళా సంఘాలు, యువజన వర్గాలు, వ్యాపార వర్గాలతో నిర్వహించిన సమావేశాలు ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారానికి కృషి చేయడం ఎమ్మెల్యేకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. సేవాభావమే బలం లబ్ధిదారుల సంక్షేమ పథకాల అమలులో వ్యక్తిగతంగా పాల్గొనడం, గృహప్రవేశ కార్యక్రమాల్లో హాజరై ప్రజలతో సన్నిహితంగా మెలగడం ప్రజల్లో సానుకూల భావనను పెంపొందించింది. పార్టీ నాయకులకు "అహంకారం వద్దు – సేవాభావంతో ముందుకు సాగాలి"అని సూచించడం పార్టీ కార్యకర్తల్లో క్రమశిక్షణను పెంచిందని నాయకులు చెబుతున్నారు. ప్రజల స్పష్టమైన తీర్పు ఈ ఎన్నికలు స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా అభివృద్ధి రాజకీయాలకు ప్రజల మద్దతుగా భావిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల విమర్శలను పక్కనపెట్టి, పనితీరును ఆధారంగా చేసుకుని ఓటు వేసినట్లు ఫలితాలు సూచిస్తున్నాయి. ముందున్న కార్యాచరణ పారదర్శక పాలన, ఆన్‌లైన్ సేవల విస్తరణ, పన్నుల సంస్కరణలు, పట్టణ హరితాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై త్వరలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. "ప్రజల ఆశలే మా దిశ – అభివృద్ధే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి, వనపర్తిలో కాంగ్రెస్ సాధించిన విజయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఫలితాలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

### మార్చురీ ఘటనపై వైద్య శాఖ సీరియస్ చర్యలు

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలు తీసుకుంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు సంబంధిత సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళ, ఆర్ఎంఓ హరినాథ్, డ్యూటీ డాక్టర్‌తో పాటు ఎన్ఎంవోలపై తక్షణ ప్రభావంతో సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భద్రతా లోపాలు, నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణ ఘటన చోటుచేసుకుందని ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. విచారణ నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన



రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కుపాదం

### - 5 మంది ఆటో డ్రైవర్లకు జైలు శిక్ష – ఒక్కరికి జరిమానా

మహబూబ్‌నగర్, మార్చి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 6 మందిని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం వారిని సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఆర్. శశిధర్ ఎదుట హాజరు పరచగా, విచారణ అనంతరం ఒక ద్విచక్ర వాహన దారునికి రూ.1000 జరిమానా విధించారు.



మద్యం సేవించి ప్రయాణికుల ఆటోలు నడిపిన 5 మంది డ్రైవర్లకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి నిరపరాధుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రయాణికులను తీసుకెళ్తున్న ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడపడం అత్యంత బాధ్యతారాహిత్య చర్య అని పేర్కొన్నారు. ఇటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## మార్చి 12న,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలువిజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీం ప్రశాంత్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 03 (ప్రజా జ్యోతి) AIPKMS జిల్లా కార్యవర్గ సమావేశం నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మహాసభలు మార్చి 12న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని వెల్లడించారు అదేవిధంగా రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ ఉమ్మడి, కామారెడ్డి పట్టణంలో మార్చి 24 25 తేదీలలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి AIPKMS జిల్లా అధ్యక్షులు Aసలీమ్,మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి మార్పులకు వ్యవసాయ కార్మికుల సంఖ్య రోజుకు పెరిగిపోతున్నదన్నారు. దేశంలో 14కోట్ల మంది వ్యవసాయం కార్మికులుండగా, రాష్ట్రంలో 60 లక్షలకు పైగా వ్యవసాయ కార్మికులు న్నారు. వ్యవసాయ పనుల్లో అధిక శాతం కూలీలే. అందులో మహిళల శ్రమ ప్రధానమైనది. అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలు చిన్న సన్నకారు రైతులు కూలిపైన ఆధారపడవలసి వస్తుందన్నారు. వీరికి ఏడాది పొడవునా365 రోజులు, ఉన్నచోటే పని దొరకక ఇతర పనులకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లవలసి వస్తున్నది. కనీస కూలి పెరిగే ధరలు కనబడడం గా గిట్టుబాటు కావడం లేదన్నారు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఆదాయం వస్తే,తప్ప కనీస అవసరాలు తీరవ న్నారు. విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందటం లేదన్నారు వీరికి లోటు ఆదాయాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలన్నారు. విద్యా ఆహారం ఇల్లు ఇంటి స్థలం, పెన్షన్లు, ఇన్సూరెన్స్, సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనేకమంది రెక్కాడితే డొక్కాడని కడుపు,నిండని శ్రమజీవులు జీవితాలు అగమ్యాగోచరంగా తయారైన అన్నారు. మరొకవైపు పేదల సంక్షేమం కోసం ఉపాధి కోసం కేటాయించిన పథకాలన్నీ అందకుండా పోయాయి అన్నారు ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వచ్చిన




నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందుత్వ దేశభక్తి, జాతీయత అంటూ అధికారంతో మహాత్మా గాంధీ జాతీయ సమగ్ర గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా పేరు మార్చి (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజుగార్) వి.బి.జి రాంజీ గా పేరు మార్చి వేశారు. నిధులు పని దినాలు పెంచవలసిందిగా, ఉపాధి హామీ కూలీలు ప్రజలు కోరుతున్నా పథకాన్ని కుదించి కోత విధించి mnregs ఎత్తివేసే ఆలోచనతో ఈ విధంగా చేపట్టడం సబబు కాదన్నారు. రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు పని దినాలు 200 పెంచాలని డిమాండ్ చేశారు. వేల లక్షలకోట్ల రూపాయలు కేంద్రం సంపన్నులకు పెట్టుబడిదారులకు రైతులు కల్పిస్తున్న ఒక్క శాతం కూడా వ్యవసాయ కార్మికులకు కేటాయించలే అన్నారు. మిగులు భూములు, ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా గుర్తించిన వారికి కూడా రెండవ వి డుత 6000 రూపాయలు విడుదల చేయలేదన్నారు గుర్తించిన వారందరికీ కూడా ఉపాధికారుతో లింకు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉందా ఏడాదికి 12,000 రూపాయలు విడుదల చేస్తూ నిధులను సామాజిక పింఛన్ ఇచ్చే విధంగా 24 వేలకు పెంచాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆరోగ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్తపెన్షన్లు, పెన్షన్లు నాలుగు వేలకు పెంచి తక్షణమే అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ, శాశ్వత వలస నివారణకై, ఉపాధి గ్యారెంటీ కోసం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడుతుందన్నారు రైతాంగ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఉద్యమాలకు మద్దతుగా నిలిచింది అన్నారు. నారాయణపేటజిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భ వన్ లో జరగబోవు రెండవ మహాసభల విజయవంతం కై ప్రజలు ,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప ,జి వెంకట్ రాములు, జిల్లా సహాయ కార్యదర్శి హాజీమలంగ్, కనక రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు వై రాజు,కే మల్లేష్ అంబటి నరసింహులు, నరసింహ, రామాంజనేయులు సమావేశంలో పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ నిజం తండ్రి మరణం చాలా బాధాకరం

కల్వకుర్తి, మార్చ్ 3( ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ఉప సర్పంచ్ నిజం తండ్రి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత విషాదకరం.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ అకాల



మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ అకాల మరణం చాలా బాధాకరం. కుటుంబానికి మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడల సంతోష్ మల్లేష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్, బాలరాజు, మల్లేష్, నరేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, రమేష్, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలములో ఘనంగా హోలీ పర్వదిన వేడుకలు




**రాయపర్తి మార్చి 3 ప్రజా జ్యోతి :** రంగులు చల్లుకొని పిల్లా, పాపలు ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించు కున్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాలలో రంగుల పండుగ హోలీ పర్వదినాన్ని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సద్విని రెడ్డి ఆదేశాల మేరకు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు. సందర్భంగా రాయపర్తి,మైలరం గ్రామం చక్రు తండాలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు,స్థానిక నాయకులతో కలిసి హోలీ వేడుకనూ పురస్కరించుకొని రాయపర్తి మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ వేడుకల్లోమైలరం గ్రామ సర్పంచ్ చిర్ర వేణు,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్,వార్డు మెంబెర్స్ గుగులోత్ వెంకన్న,బాధవత్ సుశీల-ఈశ్వర్,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్ మండల ముఖ్య నాయకులు లక్ పతి,రవి,శేఖర్,బక్కతట్ల శివరాజ్,ప్రవీణ్,నవీన్,శేఖర్ స్థానిక యువకులు మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్ని రంగులు చల్లుకున్నారు.

## మార్వాడి రాజస్థానీ ఇలా ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్**



**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :** హోలీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ రాజస్థాని మార్వాడి సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కాముని దహన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎస్ఐవిజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ అంతర్గత కామం, అహంకారం, చెడు ఆలోచన లను దహనం చేసి, ప్రతి ఒక్కరి



జీవితంలో మంచిని పెంపొందించే సంకేతంగా, పాత కట్టెలు, పిడుకలతో పెద్ద మంట పెట్టి ఈ కాముడి దహనం కార్యక్రమం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ, మార్వాడీ నాయకులు నరేష్ సాంక్ల, పవన్ కుమార్ శర్మ, బాబులాల్ జీ, స సిర్వీ, దుర్గా రామ్, వినోద్ జైన్, బైరో సింగ్, నారాయణ లాల్, హంబాడ్, నేమిచంద్ కచ్చావ, సోహన్ లాల్ సిర్వీ, దినేష్ టాంక్, నరేష్ ఖండెల్వాల్, చోగారం సిర్వీ, అనిల్ జైన్, ప్రకాష్ చౌదరి, ఓం ప్రకాష్ చౌదరి, పురుషోత్తం తివారి, సునీల్ జీ అశోక్, అనిల్ గుప్తా, దేవేందర్ కుమార్, శేఖర్ గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కో-ఆపరేట్ ఫైనాన్స్, కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్‌కు

**- శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి**
**- భవిష్యత్తులో మరింత రాజకీయ ఉన్నతిని సాధించాలని ఆకాంక్ష**




**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర బీసీ కో-ఆపరేట్ ఫైనాన్స్, కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ జన్మదిన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతిని సాధించి ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, రంగన్న గౌడ్, విక్రమ్, సంగ్రం, పాటిల్, బిట్టు, తదితరులు పాల్గొని శ్రీకాంత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హౌసింగ్ శాఖ - 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక



### త్వరలో ప్రజాప్రతినిధుల సమక్షంలో భారీ స్థాయిలో గృహప్రవేశాలు

**హనుమకొండ మార్చి 03 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పేదల గృహ కలను సాకారం చేయడం, గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం గ్రామాలను గుడిసెలు లేని ప్రాంతాలుగా మార్చడం లక్ష్యంగా ఈ ప్రణాళిక రూపొందించబడింది. 1) గృహప్రవేశాలు (మాస్ హౌస్ వార్మింగ్ / మువ్-ఇన్ డ్రైవ్స్ ఉగాది సందర్భంగా 50,000 ఇళ్లలో మే నెలలో మరో 50,000 ఇళ్లలో గృహప్రవేశాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతిపాదించారు. ఇళ్లను సమయానికి పూర్తి చేసేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించడమే కాకుండా, స్వయం సహాయక సంఘాలు ద్వారా అవసరమైన ఆర్థిక సహాయాన్ని కల్పించనున్నారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో భారీ స్థాయిలో గృహప్రవేశాలు నిర్వహించి, విస్తృత ప్రచారం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నారు. 2) 2బిహెచ్‌కే ఇళ్ల కేటాయింపు ఆక్యుపెన్సీనిర్మాణ దశలో ఉన్న ఇళ్లతో సహా అన్ని 2బిహెచ్‌కే ఇళ్ల కేటాయింపును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందు బాటులో ఉన్న మిగులు నిధులను లెక్కించి లబ్ధిదారులకు సమాచారం అందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసు కోనున్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాలను పూర్తిచేసి నివాసానికి అనుకూల వాతావరణాన్ని కల్పించనున్నారు. 3) గుడిసెలు లేకుండా గ్రామం గడ్డి, ప్లాస్టిక్ షీట్ గుడిసెలు మరియు బలహీన నివాసాల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి గృహాలు మంజూరు చేయ నున్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లను గుర్తించి కొత్తగా అర్హులైన పేదలకు మంజూరు చేసే చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో ఎస్ హెచ్ జె ఎస్ ద్వారా ఆర్థిక సహాయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. 4) ధరల నియంత్రణ (నిర్మాణ సామగ్రి ఙ కార్మిక వ్యయ స్థిరీకరణ)నిర్మాణ సామగ్రి మరియు కార్మిక రేట్ల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మేస్త్రీలను డెమో ఇళ్ల పర్యటనకు పంపించి తక్కువ వ్యయంతో నిర్మించిన ఆదర్శ ఇళ్లను చూపించనున్నారు. ఇటుక తయారీ, సెంటరింగ్ యూనిట్లు, షియర్ వాల్ యూనిట్లను ఎస్ హెచ్ జి సభ్యులకు మంజూరు చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచ నున్నారు. కొత్త ఇసుక బజార్లు ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం పద్ధతిని అమలు చేయనున్నారు. ధరల నియంత్రణ కమిటీ సమావేశాలు నిర్వహించి నిర్మాణ సామగ్రి మరియు మేస్త్రీల రేట్లను స్థిరపరచేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పేదలకు గృహ భద్రత కల్పించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులకు సమస్యలు ఉంటే నాకేంటి?

**శాయంపేట మార్చి 3 ప్రజా జ్యోతి :** రైతులకు యాసంగి సీజన్లో పంట పొలాలకు నీరు ఎక్కువగా అవసరం ఉంటుంది. రైతుల బోరు బావులు దగ్గర ఉన్న చెరువులు నుండి వచ్చే నీరు పంట పొలాలకు సరిపోదు. ఈ వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కొన్ని నిలువ ఉన్న జలాశయాల నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు విడుదల చేస్తారు. ఆ నీటిని రైతులు వినియోగించుకొని పంట పొలాలను కాపాడుకోవడానికి సర్వత్ర ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ ద్వారా ప్రభుత్వం నీటిని గత మూడు రోజుల నుండి విడుదల చేస్తోంది. మండలంలోని శాయంపేట ఆరేపల్లి గోవిందపూర్ మైలారం పత్తిపాక గ్రామాల్లోని రైతులు ఈ నీటితో రైతులు తమ పంట పొలాలకు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భంలో కొత్తగా వేస్తున్న రోడ్డు వెడల్పు ప్రక్షాళనలో ఉరుగొండ సమీప కాలువలో సంబంధిత కాంట్రాక్టర్ కాలువను బ్లాక్ చేసి పైపులైను వేయడం జరిగింది. ఆ పనులు పూర్తి అయినవి. అయినప్పటికీ రిపేరుకు సంబంధించిన కాలువకు అడ్డంగా ఉన్న పైపులైను తీసివేయలేదు. దానివల్ల కాలువ ద్వారా వస్తున్న నీరు సమీప కాలువలను చేరుకోలేక రైతుల పంట పొలాలకు అందలేక తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత డి ఈ వేణుగోపాల్ రైతులు నిలదీసి అడగడంతో కాసేపు వారితో కాలువను క్లియర్ చేస్తున్నట్టు నటించి ఇంటికి వెళ్లిపోయాడు. పరకాల ఆర్డీఓ ఎస్సారెస్పీ డిఈకి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరినప్పటికీ పట్టించుకోకుండా ఇంటికి వెళ్లి సేద తీరుతున్నాడు. దీనికి సంబంధించి రైతుల పక్షాన నవ తెలంగాణ రిపోర్టర్ డిఇ కి ఫోన్ చేసి పరిస్థితి సద్దుమనగలేదు అని అడగగా నేను ఇప్పుడే ఇంటికి వచ్చాను సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్‌కు చెప్పాను అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ పోను కట్ చేయడం జరిగింది.

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే.. మాతృమూర్తికి ఘన నివాళులు




**తలకొండపల్లి/కడ్తాల్: మార్చ్03 (ప్రజాజ్యోతి) :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.ఆయన మాతృమూర్తి గుర్క మంగమ్మ (90) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,పరిస్థితి విషమించడంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రులు హరీష్ రావు,కేటీఆర్‌లతో పాటు మరికొందరు భారాసా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ స్వగ్రామం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో వారి మాతృమూర్తి గుర్క రంగమ్మ అంత్యక్రియలు నిర్వహించడం పట్ల విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,భారాసా రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,పీసీసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహాలు కలిసి గుర్క మంగమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గుర్క మంగమ్మ అంతమయాత్రలో పాల్గొన్నారు.నివాళులు అర్పించిన వారిలో ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,తలకొండపల్లి మాజీ ఎంపీపీలు నిర్మల శ్రీశైలం గౌడ్,సిఎల్ శ్రీనివాస్ యాదవ్,వెల్దండ మాజీ జెడ్పిటిసి ద్యాప విజితాప రెడ్డి,నాయకులు ఆనంద్ గౌడ్,ఓరుగంటి వెంకట్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ముజుబూర్ రెహమాన్,వెంకటయ్య యాదవ్,లింగం గౌడ్,శేఖర్ యాదవ్‌లతో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభిమానులు తదితరులు ఉన్నారు..

## కాంగ్రెస్‌లో పలువురు సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చేరిక

- కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూ పల్లి సమక్షంలో చేరిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు
- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథ కాలు నచ్చి చేరినట్టు సర్పంచ్‌ల వెల్లడి
- ప్రభుత్వ సహకారంతో గ్రామాల అభివృద్ధి కోసం పని చేస్తా మని స్పష్టం





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 3, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కొనసా గుతున్న ప్రజాపా లన చూసి గ్రామాలు కాంగ్రెస్ బాట పడు తున్నాయని ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవా రం ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు హైద రాబాద్ తరలివచ్చిన జిల్లా లోని వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఆయన కం డువాలు కప్పి పార్టీలోకి స్వాగ తించారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో ఆదిలాబాద్ నియోజక వ ర్గంలో నిత్యం చేరికలు జరుగు తుండటం అభినందనీయమ న్నారు. గ్రామ పాలనలో ము ఖ్యమైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై చేరడం హర్షనీయ మన్నారు. గ్రామాల అభివృద్ధి కి వారంతా పాటు పడాలన్నా రు. ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా రు. పార్టీలో చేరిన జైనథ్ మం డలం నిరాల గ్రామ సర్పంచ్ చౌదరి ప్రభాకర్, ఉప సర్పంచ్ ఫిరోజ్, మావల మండలం బట్టిసావర్గం గ్రామ సర్పంచ్ మెట్పెల్లి శ్రీనివాస్ రెడ్డి, భోరజ్ మండలం తరోడా ( బి) గ్రామ సర్పంచ్ బోయర్ అరవింద్, ఆదిలాబాద్ రూరల్ మండ లం దిమ్మ గ్రామ సర్పంచ్ కొం డ లక్ష్మణ్ లకు మంత్రి జూప ల్లి ,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివా స రెడ్డి శుభాకాంక్షలు తెలిపా రు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీ లో చేరినట్లు సర్పంచ్ లు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఇంచార్జి మంత్రి సమక్షంలో చేరడం ఆ నందంగా ఉందని ఇందుకు స హకరించిన కంది శ్రీనివాస రె డ్డికి కృతజ్ఞతలు తెలుపుతు న్నా మన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావ్, గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, కయ్యూమ్, ఏవన్ , తదితరు లు పాల్గొన్నారు.

## బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ




**అల్వాల్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి) :** అల్వాల్ సర్కిల్ శ్రీకాంత్ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ గౌడ్ అన్న ఆయురారోగ్యాలతో, విజయాలతో, సేవాభావంతో ముందుకు సాగాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ యాదవ్, అరవింద్, రషీద్ పాల్గొన్నారు.

## మెండేస్బుక్ ఆధ్వర్యంలో నూతన షార్ట్ మూవీ ప్రారంభం

**ఉప్పల్ బొప్పన చెరువు**
**కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**




**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :** మండేస్బుక్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతన షార్ట్ మూవీ ని ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ బాగాయత్‌లో గల గొప్పల చెరువు కట్ట మైసమ్మ ఆలయం లో స్క్రిప్ట్ పూజ చేయించి మూవీ నుంచి స్టార్ట్ చేయడం జరిగింది. ఈ సినిమాకి షామీర్పేట్ వినోద్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఉప్పల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాషపల్లి నిరంజన చారి మొదటి షార్ట్ కి దర్శకత్వం వహించారు ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ ఆనంద నరసింహారెడ్డి చేతుల మీదుగా డైరెక్టర్ నాగిరెడ్డికి స్క్రిప్ట్ అందజేసి హీరో అఖిల్ హీరోయిన్ దీప్తి రెడ్డికి కెమెరామెన్ రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టప్పా ఖానా (పోస్ట్ ఆఫీస్)లలో విన్నుతా సేవలు

- భద్రాద్రి సీతారామచంద్ర కల్యాణ తలంబ్రాలు స్పీడు పోస్టుతో లభ్యం
- తపాలా సబ్ డివిజన్ అధికారి సందీప్ వెల్లడి




**ఖానాపూర్ మార్చ్ 3(ప్రజా జ్యోతి) :** టప్ప ఖానా (పోస్ట్ ఆఫీస్) లో వినూత్న సేవలు అందిస్తున్నట్లు నిర్మల్ జిల్లా తపాలా శాఖ సబ్ డివిజనల్ అధికారి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు కలియుగ ఆరాధ్య దైవం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ శ్రీ భద్రాద్రి సీతా రామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు ను తపాలా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లోని శ్రీసీతారామ భక్తులకు ఇంటి దగ్గరకే స్పీడ్ పోస్ట్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ నెల 27న భద్రాద్రిలో నిర్వహించే శ్రీ రామ నవమి మహోత్సవం సందర్భంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర తలంబ్రాలు ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయం ద్వారా భక్తుల ఇంటిలోకే నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవలను తపాలా శాఖ అందిస్తోంది ఆయన పేర్కొన్నారు. భక్తుల కోరిక మేరకు భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణానికి వెళ్ళ లేకుండానే పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది అని ఆయన ప్రకటనలో వెల్లడించారు . రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులకు అంత్రాలయ అర్చన,భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు లో ఒక ముత్యం, కుంకుమ, మిశ్రీ కాజు గింజలు కలిగి వున్న రూ. 450 లకు , ముత్యాల తలంబ్రాలు ఒక ముత్యం కలిగి ఉన్న రూ. 151 చెల్లించాలని అన్నారు.భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తులకు పంపిణీ చేయబడతాయి సబ్ డివిజనల్ పోస్ట్ ఆఫీసర్ సందీప్ తెలియజేశారు ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## వంకమామిడి గ్రామంలో సుజాత హార్డ్వేర్ షాప్ అగ్నికి ఆహుతి

భూదాన్ పోచంపల్లి, మార్చి 03 (ప్రజాజ్యోతి)

మండలంలోని వంకమామిడి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో సుజాత హార్డ్వేర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది.





షాప్ బంద్ ఉన్న సమయంలో ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో షాప్ నుంచి మంటలు రావడం గమనించిన స్థానికులు వెంటనే మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో షాప్‌లోని వస్తువులన్నీ పూర్తిగా కాలిపోయాయి. షాప్‌లో ఉన్న ఎలక్ట్రికల్ సామానులు, ఇంజనీరింగ్ మరియు కరెంట్ మోటార్ సామాన్లు, హార్డ్వేర్ వస్తువులు, సానిటరీ సామాన్లు, ఐరన్ సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.6 లక్షల మేర నష్టం జరిగినట్లు బాధితులు కటికరెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా హోలీ సంబరాలు

ఆలేరు మార్చి 3 ప్రజాజ్యోతి :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంతో పాటు పలు





గ్రామాలలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏ గ్రామంలో చూసిన హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధీరొక్క కలర్ పూసుకుని సంతోషం వ్యక్తం చేశారు. వీధులలో గల్లీలో సంబరాలు అంబరానంటాయి. ఏ వరుస లేకుండా హోలీ పండుగ జరుపుకున్నారు. యువకులు ఒక్కొక్కరు ఎంతో కొంత నగదు వేసుకొని చెట్ల కింద వంటలు చేసుకుని అందరూ కలిసి సంక్షిప్త భోజనం చేశారు. పిల్లలు అయితే సోమవారం వరకు నిర్వహించిన చప్పట్లు కోలలు ఆడిన విషయం తెలిసింది అందులో గుంపులు గుంపులుగా ఏర్పడి చెట్ల కిందికి వంట చేసుకొని తినడానికి వెళ్లారు. యువకులు చికెన్ తో పాటు మందు చిందు వేశారు.

## మున్సిపల్ చైర్మన్ దంపతులకు బొడ్రాయి వార్షికోత్సవ ఆహ్వానం

కోదాడ టౌన్,మార్చి 03 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని నాభి శిల బొడ్రాయి 8వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు దంపతులను బొడ్రాయి పునః ప్రతిష్ఠ కమిటీ సభ్యులు సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ నెల 10వ తేదీన మంగళవారం నిర్వహించనున్న వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఆ రోజు తెల్లవారుజామున జరిగే జలాభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం పున ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షులు నాగుబండి లక్ష్మయ్య దంపతులను వార్షికోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున్న ప్రతిష్ఠ కమిటీ సభ్యులు రైతు కమిటీ ముత్యాలమ్మ కమిటీ సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పాశం శ్రీను,కోట వెంకటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, వట్టివేళ్ల రవీందర్ రెడ్డి, వేముల రాముడు, సుంకరి నాగయ్య, పెద్ద కోట వెంకటేశ్వరరావు, పారా వెంకటేశ్వర్లు, శేషు,ప్రసాద్, ధనమూర్తి, శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## బోనగిరి గణేష్ మృతి ఆలేరు ప్రాంత యువజన, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

ఆలేరు మార్చి 3 ప్రజాజ్యోతి:

సిపిఎం ఆలేరు పట్టణ మాజీ నాయకుడు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి





గణేష్ మొదటి వర్ధంతి సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగింది .ఈ సందర్భంగా గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ భువనగిరి గణేష్ మరణం ఆలేరు ప్రాంత యువజన ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు .గణేష్ విద్యార్థి సంఘము నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అనంతరం యువజన ఉద్యమం పార్టీలో శాఖ కార్యదర్శి స్థాయికి ఎదిగాడని అతను బతికింతకాలం సమాజంలోని అన్నగారిన వర్గాలు పేదలు కార్మికుల కోసం సిపిఎం పార్టీ నాయకత్వంలో జరిగిన ప్రతి పోరాటంలో ముందుండి ఆదర్శంగా నిలిచాడని అతని నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల సాధన కోసం బలమైనయువజన ఉద్యమాన్ని నిర్మించాలని అనేక సార్లు ఆ మార్గంలో ప్రయత్నించాలని కానీ కాలం అనారోగ్యం పేరుతో అతన్ని మన నుండి దూరం చేసిందని అన్నారు. భువనగిరి గణేష్ యువజనుల కోసం క్రీడలు సాంస్కృతిక రంగాల్లో ముందుండాలని కాంక్షించి సంఘం పేరుతో ప్రతి సంవత్సరం క్రీడలు సాంస్కృతిక రంగాల్లో యువతకు ప్రోత్సాహం అందించే విధంగా డివైఎఫ్ఐ కార్యక్రమాలను నిర్మించే వాడని అన్నారు సమాజంలో అట్టడుగు వర్గాలు కార్మికులు కర్షకులు పేదలు యువజనులు అందర్నీ సమీకరించి బలమైన ప్రజాతంత్ర ఉద్యమం నిర్మించడమే భువనగిరి గణేష్ కు నిజమైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, పిసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్ , వడ్డమాను బాలరాజు, మొరిగాడి అజయ్, చెన్న రాజేష్ వడ్డేమాన్ విప్లవ్ కాసుల నరేష్ ,మాదాని నవీన్ ,యాసారపు ప్రసాద్, మొరిగాడి లక్ష్మణ్ ,గొడుగు దాస్ ,కొలుటూరి ఉపేందర్ ,ఎండి బాబా ,శివ, రేగోటి ప్రశాంత్ ,ఎక్కాల్దేవ్ భాస్కర్ ,చెక్క పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

తుంగతుర్తి, మార్చి 3,(ప్రజా జ్యోతి):

గ్రామీణ వైద్యుల సమస్యల్ని సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో టిపిసిసి అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గ్రామీణ రైతుల సంఘం సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామీణ వైద్యుల తమ సమస్యలను పిసిసి అధ్యక్షునికి వివరించారు. నాటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన జీవో నెంబర్ 1274 ప్రకారం విడుదల చేసిన గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపుని ఇస్తామని నిర్ణయించడమే కాకుండా 104,108 అంబులెన్స్ లో ప్రాక్టికల్స్ పూర్తి చేయించినట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పరీక్షలు నిర్వహించి కమ్యూనిటీ పారామెడికల్ సర్టిఫికెట్ ఇస్తామని నిర్ణయించగా నాటి ముఖ్యమంత్రి రకాల మరణం వల్ల శిక్షణ ఆగిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అటు తర్వాత ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం 2014, 2019,2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో గ్రామీణ వైద్యులు



అంతా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచినట్లు తెలిపారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుండడంతో గ్రామీణ వైద్యులకు పరీక్షలు నిర్వహించి కమ్యూనిటీ పారామెడికల్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పిసిసి అధ్యక్షులు కుమార్ గౌడ్ మాట్లాడుతూ... మీ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి మీ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. పిసిసి అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులను ఇబ్బందులకు గురి చేశారని, ఇకపై అలాంటి ఇబ్బందులు లేకుండా తమ వృత్తిని ప్రశాంతంగా కొనసాగించుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు జైరిపోతుల లక్ష్మణ్ గౌడ్, డాంగే, రాజేందర్, గ్రామీణ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొండపాడు జాతరకు వేళాయె.. నేటి నుండి ప్రారంభం

### ప్రత్యేక ఆకర్షణగా ఒంగోలు జాతి కోడెల ప్రదర్శన

చింతలపాలెం మార్చి 3 (ప్రజా జ్యోతి) :

మండలంలోని దొండపాడు గ్రామంలో శోభాయమానంగా అలంకరించబడింది. దొండపాడు జాతర అంటే ముఖ్యంగా జెయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్ రైడ్స్, ఆటబొమ్మల స్టాళ్లు, వివిధ రకాల వినోద






నిర్వహించే శ్రీ తిరుపతమ్మ 23వ వార్షికోత్సవ తిరునాళ్ల కల్యాణోత్సవ జాతర నేటి నుంచి ఘనంగా ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం సర్వాంగా సందరంగా ముస్తాబైంది. ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనున్న ఈ జాతర సందర్భంగా గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. జాతర నిర్వహణకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో ఇక్కడ నిర్వహించే ఒంగోలు జాతి కోడెల బల ప్రదర్శన ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో గుర్తింపు పొందిన ఈ పోటీలకు పరిసర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, పశుప్రేమికులు హాజరవుతారు. విజేతలకు భారీ బహుమతులు అందజేయనున్నారు. అదేవిధంగా మహిళల కోసం రింగ్ బాల్, ముగ్గుల పోటీలు, తదితర ఆటల పోటీలు నిర్వహించనున్నారు. జాతర ప్రాంగణంలో చిన్నారులు, యువతను ఆకట్టుకునేలా క్రీడలు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో జాతర మైదానం వినోద కార్యక్రమాలతో సందడి కానుంది. జాతర సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. జాతర సందర్భంగా భక్తులకు రెండు పూటల మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రోజుకు వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందించనున్నారు. కల్యాణోత్సవ వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కలిసి చేసుకునే దొండపాడు శ్రీ తిరుపతమ్మ జాతర చూడటానికి రెండు కళ్ళు సరిపోవు అంటే అతిశయోక్తి కాదు.

## పసునూరు లో ప్రమాదకరంగా వ్యవసాయ బావి

నాంపల్లి,మార్చి,03(ప్రజా జ్యోతి):

మండలంలోని పసునూరు గ్రామంలో పాత గ్రామపంచాయితీ సమీపంలో పాతబడి ఉన్న వ్యవసాయ బావి ప్రమాదకరంగా మారింది. పదుల కొద్ది పాములు ఇండ్లలోకి వస్తున్నాయి. ఇండ్లలో చిన్న పిల్లలు ఉన్నారు. ప్రక్కనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. ఈ కాలనీలోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.చనిపోయిన మూగజీవాలను, చెత్త, చెదరం ఆ



బావిలో కొందరు పడవేయడం ద్వారా అవి కుళ్లిపోయి విపరీతమైన దుర్వాసన వస్తుంది. దీంతో ప్రజలకు వాంతులు, విరోచనాలతో రోగాల పారిన పడుతున్నట్లు తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

వేములపల్లి మార్చి 3(ప్రజా జ్యోతి):–

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గల చారిత్రాక దేవాలయం శ్రీ శ్రీ పార్వతి





రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని మంగళవారం వేద పండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 300 మంది దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతోపాటు సమీప మండలాల నుంచి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కాదా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు, సందీప్, ఎలికట్టి భరత్, ఈవో మృత్యుంజయ శాస్త్రి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల సందడి... ఉత్సాహంతో "ఉప్పొంగిన హోలీ వేడుకలు"

భూదాన్ పోచంపల్లి, మార్చి 03 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామ వీధులు, గల్లీలు రంగుల హరివిల్లు కమ్ముకున్నట్లు కనిపించాయి. చిన్నారులు, మహిళలు, యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హర్షధ్వానాలతో పండుగను ఆహ్లాదంగా జరుపుకున్నారు.






ప్రత్యేకంగా యువత భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలకు మరింత ఊపునిచ్చారు. డప్పుల మోగింపు, పాటల సందడి మధ్య రంగుల జల్లులు కురుస్తుండగా గ్రామాలు ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. ప్రతి గ్రామంలోనూ హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. ముఖాలన్నీ రంగులతో కళకళలాడుతూ స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబించాయి. ఏ విధమైన ఆడంబరాలు లేకుండా, ప్రత్యేక వరుసలు లేకుండా అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవడం విశేషం. యువకులు తమ వంతు నగదు సేకరించి చెట్ల కింద సమూహాలుగా వంటలు వండి, అందరూ కలిసి సామూహిక భోజనం చేశారు. ఆహార సువాసనలు గ్రామమంతా వ్యాపించగా, స్నేహబంధాలు మరింత బలపడ్డాయి. చిన్నారులు అయితే సోమవారం వరకు చప్పట్లు, కోలాటాలు ఆడుతూ సందడిని కొనసాగించారు. గుంపులుగా ఏర్పడి చెట్ల కిందకు వెళ్లి వంటలు చేసుకుని తినడం, పాటలు పాడుతూ ఆటపాటలతో గడపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మాదిగ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా చింతా బాబు మాదిగ

కోదాడ టౌన్,మార్చి 03 (ప్రజా జ్యోతి):



ఎమ్మార్పీఎస్ తెలంగాణ అనుబంధ విభాగమైన మాదిగ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు చింతా బాబు మాదిగ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మేడి పాపన్న మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఉద్యమంలో చురుగ్గా పనిచేస్తున్న చింతా బాబు సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఎస్సీల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా భవిష్యత్తు కార్యచరణను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం చింతాబాబు మాదిగ మాట్లాడుతూ తనకు రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మాదిగ బిడ్డకు అండగా ఉండి న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## చంద్రగ్రహణం సందర్భంగా
## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మూసివేత





**మెండోరా: మార్చ్/03 (ప్రజా జ్యోతి):** చంద్రగ్రహణం సందర్భంగా మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంను మంగళవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 7.00గంటల వరకు మూసివేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ తెలిపారు. గ్రహణ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ ద్వారాలను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ చంద్రగ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి, స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక దిష్టి పూజ ఆరాధన, అభిషేకాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. బుధవారం నుండి భక్తులు యథావిధిగా స్వామివారిని దర్శించుకోవచ్చని తెలిపారు.

## రంగుల హోరులో మెండోరా యువత







**మెండోరా: మార్చి /03 (ప్రజా జ్యోతి):** వసంత ఋతువుకు నాంది పలికే రంగుల పండుగ (హోలీ)ను మెండోరా మండల కేంద్రంలోని యువకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువత గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ యువత సందడి చేశారు. చిన్నారులు , నాయకులు కూడా రంగులాటలో పాల్గొని హోలీ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు. కొందరు యువకులు సహజ రంగుల వినియోగం, నీటి వృథా నివారణపై అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఆత్మీయ అనురాగాలతో పండగ జరుపుకున్నారు. మొత్తం మీద మెండోరా మండల కేంద్రంలో హోలీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఉత్సాహభరితంగా ముగిశాయి.

## సిరికొండలో
## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

- పెద్దపులి సంచారం నేపథ్యంలో

అప్రమత్తంగా ఉండాలి: రేంజ్ అధికారి నర్సింగ్ రావు






**నిజామాబాద్ రూరల్: మార్చి, 3 (ప్రజాజ్యోతి)** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని ఆశ్రమ పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి కె. నర్సింగ్ రావు మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు జాతీయ సంపదలని పేర్కొన్నారు. అడవులను సంరక్షిస్తేనే వన్యప్రాణులను కాపాడగలమని, వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. ఇటీవల కమ్మర్పల్లి రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం నమోదైన నేపథ్యంలో సిరికొండ మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొలాల చుట్టూ కరెంటు వైర్లు ఏర్పాటు చేయవద్దని, పులి తిరిగిన ఆనవాళ్లు గమనించిన వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రాత్రి వేళల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి గంగారం రావుట్ల, శిక్షణ అధికారి లచ్చయ్య, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్
# కాపర్ కాయిల్స్ దొంగల ముఠా గుట్టురట్టు









**నిజామాబాద్ రూరల్: మార్చ్, 4 (ప్రజా జ్యోతి)** గత మూడు నెలలుగా నిజామాబాద్ జిల్లా మరియు నిర్మల్ జిల్లా పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలు (కాపర్ కాయిల్స్) దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి గుట్టు రట్టుచేశారు. ఈ వివరాలను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు.నవీపేట, నందిపేట, బోధన్ రూరల్, ఎడపల్లి తదితర మండలాలతో పాటు నిర్మల్ జిల్లాలోని బాసర, ముధోల్, భైంసా, కుంటాల, నర్సాపూర్ ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు జరగడంతో ఎలక్ట్రిసిటీ శాఖ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితులు అఫ్జల్ ఖాన్, అర్బాజ్ ఖాన్, సిద్దిక్ ఖాన్‌లను అరెస్ట్ చేయగా, మరికొందరు పరారీలో ఉన్నారు. నిందితులు పగలు రెక్కీ నిర్వహించి, రాత్రివేళ బైక్‌లు, ఆటో సహాయంతో ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి రాగి తీగలు అపహరించేవారని వెల్లడైంది. దొంగిలించిన కాపర్‌ను భైంసా, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన రిసీవర్లకు కిలోకు రూ.800 చొప్పున విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి సుమారు 1.20 క్వింటాళ్ల కాపర్ కాయిల్స్, రూ.2.75 లక్షల నగదు, రెండు బైక్‌లు, ఒక ఆటో, దొంగతనానికి ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్‌పై రెండు జిల్లాలకు చెందిన సుమారు 34 కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రకాష్ యాదవ్ పర్యవేక్షణలో సీఐ బి. శ్రీనివాస్, ఎస్ఐ కే. శ్రీకాంత్ తదితరుల బృందం చాకచక్యంగా వ్యవహరించి కేసులను ఛేధించింది. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేధనలో పాల్గొన్న అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# చంద్రగ్రహణం అంటే ఏమిటి..? ఎందుకు ఏర్పడుతుంది...?

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)** ఆకాశంలో జరిగే అద్భుతమైన ఖగోళ సంఘటనల్లో చంద్రగ్రహణం ఒకటి. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే సూటి రేఖలో ఉన్నప్పుడు, భూమి నీడ చంద్రుడిపై పడటాన్ని చంద్రగ్రహణం అంటారు. ఈ సంఘటన పౌర్ణమి రోజునే జరుగుతుంది.చంద్రగ్రహణం ఎందుకు పడుతుంది?సూర్యుడు వెలుతురు ఇస్తాడు. చంద్రుడు ఆ వెలుతురును ప్రతిఫలింపజేస్తాడు. అయితే భూమి సూర్యుడు మరియు చంద్రుడి మధ్యకు వచ్చినప్పుడు, సూర్యకాంతి చంద్రుడికి పూర్తిగా లేదా కొంతమేరకు చేరకుండా భూమి అడ్డుగా నిలుస్తుంది. అప్పుడు భూమి నీడ చంద్రుడిపై పడుతుంది. దాంతో చంద్రుడు కాస్త మసకబారినట్లు లేదా ఎర్రటి రంగులో కనిపిస్తాడు. దీన్నే చంద్రగ్రహణం అంటారు.

**చంద్రగ్రహణం రకాలు**

పూర్తి చంద్రగ్రహణం -- చంద్రుడు పూర్తిగా భూమి గాఢ నీడలోకి వెళ్లినప్పుడు.భాగిక చంద్రగ్రహణం -- చంద్రుడి కొంత భాగం మాత్రమే నీడలోకి వెళ్లినప్పుడు.ఉపచ్ఛాయ చంద్రగ్రహణం -- భూమి స్వల్ప నీడలో చంద్రుడు ప్రవేశించినప్పుడు, పెద్దగా మార్పు కనిపించదు.

**శాస్త్రీయ ప్రాధాన్యం**

చంద్రగ్రహణం పూర్తిగా సహజ ఖగోళ ప్రక్రియ. దీనివల్ల ఎలాంటి అపశకునాలు లేదా అనర్థాలు జరగవని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. భూమి, చంద్రుడు, సూర్యుడు గమనించే కక్ష్యల కారణంగానే ఈ సంఘటన జరుగుతుంది.

**ప్రజలకు సూచనలు**

చంద్రగ్రహణాన్ని కళ్లతో నేరుగా చూడవచ్చు. ఇది సూర్యగ్రహణంలా ప్రమాదకరం కాదు. పిల్లలు, విద్యార్థులు ఈ అరుదైన ఖగోళ విశేషాన్ని పరిశీలించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఖగోళ శాస్త్రంలో ఆసక్తిని రేకెత్తించే చంద్రగ్రహణం ప్రకృతి సౌందర్యానికి నిదర్శనం అని చెప్పుకోవచ్చు.

## పండగల పూట
# విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు

- మారమ్మత్తుల పేరుతొ విద్యుత్ నిలిపి వేసి కాలయాపన చేస్తున్న అధికారులు
- ప్రశ్నిస్తే వారి పై కక్ష సాధింపు చర్యలు
- పై అధికారులకు వినియోగదారులకు అడ్డు గోడ లా ఉన్నా లోకల్ విద్యుత్ అధికారులు
- చేయి తడపందే రైతు ట్రాన్స్ఫారా లు మరంమత్తు చేయరు



**ధర్పల్లి:మార్చ్/ 03 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలకేంద్రములోని విద్యుత్ అధికారులు. మారమ్మత్తుల పేరుతో సోషల్ మీడియాలో ఒక సమాచారం పెట్టి ఇష్టం వచ్చినట్టు వ్యవహారిస్తున్నారు విద్యుత్ అధికారులు. మంగళవారం మండలకేంద్రములో మారమ్మత్తుల పేరుతొ ఉదయం 10:30 గంటలకు విద్యుత్ తొలగించేశారు. అసలే పండగ సమయం వారు ఎక్కడ పని చేస్తున్నారో తెలియదు. ఎవరు చేస్తున్నారో తెలియదు. విద్యుత్ ఎప్పటి వరకు వస్తదో తెలియని అయోమయంలో ఆ సోషల్ మీడియా గ్రూపులో లేని వినియోగదారులు, ఫోన్ చేస్తే స్పందించరని అని గ్రామస్థులు ఆగ్రహం వెక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం పై ఏఈ ని మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో అడిగితే గ్రామములో మరమ్మత్తులు జరుగుతున్నాయి అందుకే అని సమాధానం గ్రామము లో 15 ట్రాన్సురాలు ఉన్నాయని ప్రతి ట్రాన్సుర్మార్ కు గ్రెడ్ సెట్ లు ఏర్పాటు చేస్తున్నామని, వేసవిలో ఇబ్బందులు తలెత్తకుండా వీటిని బిగిస్తున్నాని సమాధానం ఇచ్చారు.పండగ పూట విద్యుత్ అంతరాయం పై స్థానికులు సబ్ స్టేషన్ కు వెళ్ళి ఏఈ తో మాట్లాడగ మారమ్మత్తుల నిమిత్తం ఆపామని సమాధానం గతంలో ఉన్నత అధికారులు తమకు తెలిపిన ప్రకారం యే ట్రాన్సుర్ వద్దా సమస్య ఉంటే కేవలం ఆ ట్రాన్సఫార్మర్ ప్రాంతంలో విద్యుత్ నిలిపివేసి అక్కడ పనులు చేసుకునే వీలు ఉండగా, గ్రామము మొత్తం విద్యుత్ నిలిపివేయడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దశల వారీగా ఒక ప్రాంతలో సమస్యను పరిష్కరించిన తర్వాత, మరో ప్రాంతంలో మరమ్మాత్తులు చేయవచ్చుకదా అని గ్రామస్థులు ప్రశ్నించారు. ఇంత జరిగాక అధికారులు స్పందించి సుమారు 2:30 కు విద్యుత్ సరఫరా చేశారు. ఏదేమైనప్పటికి మండల కేంద్రములో విద్యుత్ అధికారులు ప్రతిసారి సమస్య ఉందని గ్రామము మొత్తం విద్యుత్ నిలిపివేయడం అధికారులకు పరిపాటిగా మారిందని, ఇంతకుముందు ఒకసారి సబ్ స్టేషన్ లో సమస్య ఉందని పై అధికారులు వచ్చి మరమ్మత్తులు చేసే దాకా వచ్చింది అప్పుడు ఒకరోజు మొత్తం కరెంటు లేదు అయినా గాని పై అధికారులు బాగానే ఉన్నప్పటికీ కింది స్థాయి సిబ్బందితో అటు ఉన్నత అధికారులతో పాటు ప్రభుత్వానికి చెడ్డపేరు తేస్తున్నారని వినియోగదారులు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సమస్య ఉన్నచోట విద్యుత్ నిలిపివేసి సకాలంలో పనులు పూర్తి చెయ్యాలని అధికారులను కోరుతున్నారు.

# అత్యంత వైభవం శ్రీనివాసుని బ్రహ్మోత్సవం







**మోర్తాడ్ మార్చ్ 3(ప్రజా జ్యోతి)** మోర్తాడ్లోని అత్యంత పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మహా వైభవంగా జరుగుతున్నాయి. దాదాపు 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం అత్యంత పురాతనమైనదిగా చెప్పుకోవచ్చు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఉపయోగించే రథం తెలంగాణలోని ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఎక్కడ లేనట్టుగా చరిత్ర చెబుతుంది. ఎప్పుడు చిరునవ్వుతో భక్తులను పలకరించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు కేవలం ఈ ఆలయంలోనే పద్మావతి తో కలిసి దర్శనమిస్తారు. నవార్మిక బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం పాల్గొన శుద్ధ ఏకాదశి రోజున ప్రారంభమవడం జరుగుతుంది. అర్ధరాత్రి జరిగే స్వామి వారి రథోత్సవం భక్తులను ఓలరారిస్తుంది.

**ఆలయ చరిత్ర పురాణోక్తం**

ప్రస్తుతం మోర్తాడ్ లో ఉన్న ఆలయం ఏర్పాటు వెనుక మహిమాన్విత చరిత్ర ఉన్నట్లు గౌడ సంఘం ప్రచురించిన మోర్తాడ్ చరిత్ర పుస్తకంలో స్పష్టంగా పేర్కొన్నారు. తిరుమల శ్రీనివాసుని దర్శనాన్ని కాంక్షించిన మునీశ్వరులు అక్కడికి వెళ్లలేక తడపాకల్ పవిత్ర గోదావరి నది తీరాన ఘోర తపస్సును ఆచరించాడు. ఆ మునీశ్వరుడి తపస్సుకు మెచ్చిన శ్రీనివాసులు స్వప్నంలో సాక్షాత్కరించి వరం ఇచ్చాడని పుస్తకంలో పేర్కొన్నారు. అందులో భాగంగానే మర్నాడు తాను సర్ప రూపంలో వెళ్తానని, ఎక్కడైతే అంతర్ధానం అవుతానో అక్కడే తనకు ఆలయాన్ని నిర్మించి పూజలు చేయాలని భక్తుల కోరికలు తీరుస్తానని వరం ఇచ్చారు. కలలో స్వామి వరమిచ్చినట్టుగానే మర్నాడు ఉదయం మునీశ్వరుడికి దారి చూపుతున్న సర్పం ప్రస్తుతం మోర్తాడ్ ఆలయంలో శ్రీనివాసుడు మూలవిరాట్టుగా ఉన్న ప్రాంతంలోనే అదృశ్యమైందని పేర్కొన్నారు. స్వామి కోరుకున్నట్లుగానే అక్కడే శ్రీనివాసుని విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. ఆ తర్వాత పద్మావతి విగ్రహాన్ని కూడా స్వామివారి పక్కనే ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. ఎక్కడ కనిపించిన విధంగా అమ్మవారు స్వామివారు చిరునవ్వుతోని భక్తులకు దర్శనమిస్తుంటారు. ఎత్తైన పద్మ పీఠంపై స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ కోరికలు నెరవేర్చుకుంటూ మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయం మధ్యలో ఏర్పాటు చేసిన అల్లుబండ భక్తుల కోరికలకు ప్రతీకగా నిలుస్తుంది. అల్లుబండ మధ్యలో నాణాణ్ణి వుంచి బొటన వేళ్లను అల్లుబండ పైన పెడితే వారి ప్రమేయం లేకుండానే చేతివేళ్లు చుట్టూ తిరిగి వస్తాయని తద్వారా కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకం.

**వంశపారంపర్య అర్చనలు**

ఆలయంలో నేటికి కూడా ఆనాటి నుండి అర్చన దప్పూరి వంశం వారే స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. దప్పూరి వంశానికి చెందిన ప్రవీణ్ ఆచార్యులు ప్రస్తుతం ఆలయ అర్చకులుగా సేవలు చేస్తున్నారు. ప్రతియేటా ఆలయంలో ముక్కోటి ఏకాదశి, స్వామివారి తిరునక్షత్ర వేడుకలు, అధ్యయనోత్సవాలు, తదితర ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. స్వామివారి తిరునక్షత్రం శ్రవణ నక్షత్రం రోజున ఆలయంలో అభిషేక అర్చన కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం స్వామిని దర్శించుకున్న భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణాలు చేయడం సాంప్రదాయంగా వస్తోంది. ప్రతి ఏటా పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు ప్రారంభమై తొమ్మిది రోజులపాటు నవార్ణిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. త్రయోదశి రోజున స్వామి వారి తిరు కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. డోలోత్సవం దోపుకథలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వైభవంగా జరుగుతాయి. పాల్గుణ శుద్ధ విదియ నాడు అర్ధరాత్రి రెండు గంటల రెండు నిమిషాలకు స్వామివారి రథోత్సవం ప్రారంభం అవుతుంది. మోర్తాడ్ తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ఆలయం నుండి రథ మంటపం వరకు వెళ్లి మళ్లీ ఆలయానికి ఉదయానికల్లా చేరుకుంటుంది. నాగవెల్లి పుష్పయాగం చక్ర తీర్థంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**అతి ఎత్తైన చెక్క రథం**

స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఉపయోగించే రథం పూర్తిస్థాయి చెక్కతో నిర్మించారు. 1932 లో ఆనాటి మోర్తాడ్ దేశముఖులు సినిమా దాదాపు 48 ఫీట్ల ఎత్తుతో పూర్తిస్థాయి చెక్కతో ఏర్పాటు చేశారు. రథానికి ఏర్పాటుచేసిన చక్రాలు కూడా చెక్కతోనే ఉండేవి. అందుకే ఆనాటి నుండి దేశ్ముఖులు పూజలు చేసిన తర్వాతే రథం కదలడం సాంప్రదాయంగా వస్తోంది. ఆరు సంవత్సరాల క్రితం రథానికి మరమ్మత్తులు చేసి ఇనుప చక్రాలను అమర్చారు. వేలాది మంది భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథాన్ని లాగడంతో నేత్రపర్వంగా ఉంటుంది.

**మతసామరస్యానికి ప్రతీక**

ఆలయానికి ముందు నిర్మించిన ప్రధాన రాజగోపురం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. రెండున్నర దశాబ్దాల క్రితం ఆలయానికి ముందు గోపురం నిర్మించాలని నిర్ణయించడంతో భక్తులు చందాలు వేశారు. ఇందులో ఇతర మతాన్ని చెందినవారు కూడా తమ వంతుగా చేయూతను అందించడంతో గోపురం నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఈ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని కోరికలు కోరుకుంటే అవి తప్పక నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

**స్వర్ణ కిరీటం**

ఈసారి స్వామివారికి భక్తులు స్వర్ణ కిరీటాన్ని బహుకరించారు. దాదాపు 38 తులాల తో అందమైన స్వర్ణ కిరీటాన్ని తయారు చేయించి తిరు కళ్యాణం రోజున మూలవిరాట్ కు అలంకరించారు. ఆలయంలో పద్మావతి శ్రీనివాసుల మూలవిరాట్ లతో పాటుగా ఉత్సవమూర్తులు చక్రవాళ్లు నమ్మాళ్ళు బార్లు రామానుజుల వారల విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తాయి.

## మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) సోమవారం సాయంత్రం జహీరాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మున్సిపల్ కమిషనర్ ఉ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూతనంగా జహీరాబాద్ మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రానున్న రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, ముఖ్యంగా ప్రార్థన మందిరాల వద్ద పరిశుభ్రత, ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు, రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , అదేవిదంగా పెండింగ్ టాక్స్ (బకాయిలను) వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైతు రామ్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ లు తంజీమ్, గౌస్ గోరి, జాకీర్, జాహేద్ అలీ, మహిపాల్ యాదవ్, దీపక్, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్ , అబ్దుల్లా, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో ఘనంగా హోలీ సంబరాలు



రాయికోడ్ మార్చి 03 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో హోలీ పండుగను మంగళవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, యువత రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు రంగుల మయం అయ్యాయి. ఈ సందర్భంగా యువకులు సంగీతానికి నృత్యాలు చేస్తూ పండుగను సందడిగా మార్చారు. మహిళలు, వృద్ధులు కూడా పరస్పరం అభినందనలు తెలియజేసుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## స్వధర్మమే సంపూర్ణ రక్ష..!

- మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి
- జహీరాబాద్ చేరుకున్న రథయాత్ర
- అడుగడుగునా నీరాజనం
- ఘనంగా స్వాగతం పలికిన పట్టణ భక్తులు





జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ న్యాల్‌కల్ మండల్ భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయా లను ప్రతి ఒక్కరు పాటించాలని, మన ధర్మమే మనకు రక్షణగా ఉ ంటుందని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహా మండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ అన్నారు. బర్దిపూర్ ఆశ్రమ వ్యవస్థా పకులైన శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర--పల్లకి సేవ రథయాత్ర ఆరవ రోజైన మంగళవారం ఉదయం 6 గంటలకు హద్నూర్ నుంచి బయలుదేరి న్యామతాబాద్, చౌరస్తా గంగ్వార్, బంగ్లా మీర్జాపూర్, కొత్తూర్, బీదర్ క్రాస్ రోడ్ గ్రామాల మీదుగా రాత్రికి జహీరాబాద్ కైలాసగిరి శివాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. భారతీయ సనాతన ధర్మం గొప్పదని, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఇతర సంస్కృతులను అనుసరించడం సముచితం కాదని, మన ధర్మమే మనకు నిజమైన రక్షణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి దశలోనూ భారతీయ సంస్కృతి, సంప్రదాయా లు అణువణువునా నిండి ఉన్నాయని చెప్పారు. విదేశీ సంస్కృతిని అతి ఉత్సాహం తో అనుసరించడం అనేది మంచి పద్ధతి కాదని తీవ్రంగా మండిపడ్డారు. మన మూలా లను మరిచిపోకుండా సనాతన విలువలను కాపాడుకోవాలని సూచించారు. పాదయాత్ర భక్తులకు కొత్తూర్, జహీరాబాద్ లలో డాక్టర్. శరణప్ప, నర్సింహారెడ్డి, అల్లాడి నరసింహులు, రాజయ్య బెజగం, సాయిరెడ్డి విఠల్ రెడ్డి, నామరవి కిరణ్, బిర్నెల్లి విద్యాసాగర్ తదితరులు ఏర్పాట్లను చేశారు.

## హోలీ పండుగ రంగుల సంబరాలు









చేర్యాల మార్చి 3(ప్రజాజ్యోతి): హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ ఇది రంగుల పండగగా ప్రసిద్ధి చెందింది. మన సంస్కృతి వారసత్వాలకు ప్రతీకగా నిలుస్తున్న ఎన్నో పండుగలలో హోలీ కూడా అంతే ప్రాధాన్యత సంతరించుకుంది. హోలీ పండుగ నేపథ్యంలో మంగళవారం చేర్యాల మండలంతో పాటు పలు గ్రామాల్లో చిన్నా, పెద్దా అని తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో హోలీ పండుగను సంబరంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే ప్రజలు రోడ్లపైకి వచ్చి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో హోలీ పండుగను జరుపుకున్నారు. చేర్యాల పట్టణంలోని వివిధ కాలనీలోనీ ప్రజలు రంగులు పూసుకుంటూ సందడిగా గడిపారు. చేర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు డప్పు చప్పులతో ర్యాలీగా వచ్చి హోలీ సంబరాలు జరుపుకున్నారు. కనుల విందైన పండుగ హోలీనీ వయసుతో నిమిత్తం లేకుండా అందరూ రంగులు పులుముకుంటూ కేరింతలతో, ఆనందాలతో ఉ త్సాహంగా జరుపుకున్నారు.

## విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం 30%శాతం నిధులు కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి - ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేష్



జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జహీరాబాద్ లో ఎమ్మెల్యే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ నర్సింలు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. రాజేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతున్నాయి అన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30% శాతం నిధులు కేటాయించాలి కానీ గతంలో అరకొర నిధులు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం 2026- 2027 బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30%శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గతంలో రాష్ట్రీయ విశ్వవిద్యా లయాలలో విద్యార్థి సంఘాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విశ్వవిద్యాలయలలో ఎన్నికలను రద్దు చేసింది కాబట్టి ఇప్పుడు మరల విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమావేశాలలో చర్చించి ఎన్నికలు నిర్వ హించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రినీ నియమించే విధంగా చర్చలు జరపాలని కొట్లాది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులు మరల రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందులకు గురి కాకుండా ఈసారైనా ప్రభుత్వ విద్యారంగానికి 30% శాతం నిధులు మంజూరు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి బలోపేతానికి కృషి చేసేలాగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు అభి ,హరీశ్, రిషి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ భూ అక్రమ దందాదారులపై చర్యలు తీసుకోవాలి

- కొండాపూర్ 144 సర్వేనెంబర్ భూమిపై కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- ప్రభుటికల్గా భూమి 22 ఏ ప్రకారం ప్రభుత్వ భూమిగా 144 సర్వేనెంబర్ నిర్ణయించడంతో
- కొంతమంది అధికారుల అండదండలతో యదేచ్ఛగా కబ్జా చేసి నిషేధిత జాబితాలో ఉన్న భూమిని సాగు చేస్తున్నారు
- జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు న్యాయం చేయకపోతే త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రజలు



మనోహరాబాద్, మార్చ్ 03 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామానికి అనుకొని ఉన్న 144 సర్వే నెంబర్ 11 ఎకరాల 37 గుంటల భూమిని కొంతమంది బుక్ కబ్జాకు పాల్పడుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రభుత్వ భూమిగా ఏర్పడ్డ భూమిని కార్యకత భూమితో దొరల పేరుతో ఉన్న ఈ భూమిని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పనిచేసిన ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మనోహర తాసిల్దార్ అయిన బిక్షపతికి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ భూమి అనుకున్న వ్యక్తుల పేరుతో అప్పటిదాసిల్దార్ బిక్షపతి భూమి రిజిస్ట్రేషన్ చేశారు. ఇలా కొంతకాలంగా బినామీల పేరుతో డాక్యుమెంట్లు సృష్టించే ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. కానీ ఇప్పుడు 22 ఏ ప్రకారం ప్రాపర్టీ ప్రాపర్టీ ల్యాండ్ గా గత కలెక్టర్ రాహుల్ రాజ్, ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా అమ్మకాలు జరగవద్దని 144 సర్వే నంబర్ గల భూమి ని నిషేధిత జాబితాలో చేర్చారు. ఇప్పుడు మళ్లీ అక్రమ అక్కులు ఇందులో జెసిపి రానున్న రోజుల్లో రానున్న రోజుల్లో ఖమ్మంలో జరిగిన భూదాన్ భూముల విషయమే ఇక్కడ జరుగుతుందా అన్న విషయంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు యంత్రాలతో ల్యాండ్ డెవలప్మెంట్ చేస్తూ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొండాపూర్ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలపై శ్రద్ధతో 144 సర్వే నెంబర్లు ఉన్న భూమి పదకొండు ఎకరాల 37 గుంటల భూమిని గ్రామానికి కాకుండా ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

- బీజేపీ నాయకుడు పాలింకర్ సంతోష్



జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్) హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమా నత్వానికి ప్రతీక. ఈ ఏడాది మార్చి 4వ తేదీన( ఈరోజు ) జరుపుకోనున్న ఈ హోలీ కేవలం రంగుల ఆట మాత్రమే కాదు. దీని వెనక గొప్ప పురాణ చరిత్ర సామాజిక ప్రాముఖ్యత వసంత కాలపు ఆహ్వానం దాగి ఉన్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ వేడుకను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. హోలీ చరిత్ర విశిష్టత : హిందూ క్యాలెండర్ ప్రకారం.. పాల్గొన మాసంలోని పౌర్ణమ రోజున హోలీ పండుగలు జరుపుకుంటారు. చలి కాలం ముగిసిన, వేసవి కాలం ప్రారంభమయ్యే వసంత కాలంలో ప్రకృతి కొత్త చేగులతో కళకళలాడు తున్నప్పుడు ఈ రంగుల పండుగ వస్తుంది. హోలీ జరుపుకోవడానికి ప్రధాన కారణం భక్త ప్రహ్లాదుని కథ. హిరణ్య కాశివుడు అని రాక్షస రాజు తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తిని పూజించడం సహించలేక పోతాడు. ప్రహలదుడిని చంపడానికి అనేక ప్రయత్నాలు చేసి విఫల మైన తర్వాత.. తన సోదరి హోలీక లి సహాయం కోరుతాడు. హోలికకు అగ్నిలో కాలకుండా ఉండే వరం ఉంటుంది. ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకొని మంటల్లో దూకుతుంది. కానీ.. విష్ణు మాయ వల్ల దైవ చింతనంలో ఉన్న ప్రహల్లాదుడు సురక్షితంగా బయటపడతాడు. రాక్షస గుణశీ ఉన్న హోలీ మంటల్లో కాలిపోతుంది. ఈ విధంగా చెడుపై మంచి గెలిచిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ లి హోళిక దహనం చేస్తారు. దీనికి మనం కాముని పున్నమ్ అని అంటాము అని బిజెపి నాయకుడు పాలెం కార్ సంతోష్ అన్నారు.

## ఘనంగా విశ్వశాంతి పాఠశాలలో హోలీ సంబరాలు

- రంగుల హరివిల్లు.. హృదయాల కలయిక హోలీ
- చెడుపై మంచికి సంకేతమైన పండుగ
- వసంత ఋతువు ఆహ్వానించే ఆనంద వేడుక
- రంగులతో రగిలే స్నేహ బంధాలు
- సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం
- పర్యావరణ హితంగా హోలీ పండుగ జరుపుకోవాలి
- కరస్పాండెంట్ విజయ్ కుమార్



జహీరాబాద్, మార్చ్ 3(ప్రజా జ్యోతి న్యూస్) కోహిర్ మండల కేంద్రంలో విశ్వశాంతి పాఠశాలలో కరస్పాండెంట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. మండల ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో హోలీ పండుగకు విశిష్ట స్థానం ఉంది. రంగుల సందడితో, నవ్వుల హర్షధ్వను లతో, స్నేహాల మాధుర్యంతో నిండిన ఈ వేడుక వసంత ఋతువుకు స్వాగతం పలుకు తుందని పేర్కొన్నారు. ప్రకృతి కొత్త ఆకులతో కళకళలాడే సమయాన, మనుషుల హృదయాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపే పండుగే హోలీ అని తెలియజేశారు. హోలీకి ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం ప్రజల్లో నమ్మకాన్ని, భక్తిని పెంపొందిస్తుంది. సత్యం, భక్తి, ధర్మం చివరికి విజయం సాధిస్తాయనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని వివరించారు. హోలీ ముందు రాత్రి చేసే అగ్నివేడుక చెడును దహనం చేసిన సంకేతంగా భావిస్తారు. మరుసటి రోజు రంగులతో ఒకరినొకరు అలంకరించు ఉత్సాహంగా మారుస్తాయి. ఈ ఆనంద వేడుకలో జాగ్రత్తఅవసరం. రసాయన పదార్థాలు కలిగిన రంగులు చర్మానికి, కళ్లకు హానికరం, సహజ పదార్థాలతో తయారైన రంగులు వినియోగించడం ఆరోగ్యకరం. నీటిని అధికంగా వృథా చేయ కుండా, ఇతరు లకు ఇబ్బంది కలగకుండా పండుగ జరుపు కోవడం సమాజ బాధ్యతగా మారాలని అన్నారు. హోలీ కేవలం రంగుల ఆట కాదు, మనసుల మధ్య ఉన్న గోడలను కూల్చే వేడుక, ప్రేమ, ఐక్యత, సహనం వంటి విలువ లను గుర్తు చేసే పండుగ, రంగులు ఎంత వైవిధ్యంగా ఉంటాయో, మన జీవితం కూడా అంతే రంగులమయంగా ఉండాలని సూచించే సందేశమే హోలీ. ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది ఈ పండుగలో వయస్సు, వర్గం, భేదం అనే తేడాలు ఉండవు, పిల్లలు నుంచి పెద్దల వరకు అందరూ కలిసి రంగులు వేసుకుంటారు. గత విభేదాలు మరిచి కొత్తగా స్నేహ హస్తం చాచి శుభాకాంక్షలు చెప్పు కోవడం హోలీ ప్రత్యేకత. ఇంటింటా స్వీట్లు తయారు చేసి పంచుకోవటం బంధువులు కలుసుకోవడం సామాజిక బంధాలను మరింత బలపరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో హోలీకి ప్రత్యేక ఉత్సాహం కనిపి స్తుంది. యువత డోలుమోగిస్తూ ఊరంతా సంబరాలు చేస్తున్నారని మనస్ఫూర్తిగా అభినంది స్తున్నారు. పట్టణాల్లో కూడా కాలనీల్లో, వీధుల్లో సమూహంగా వేడుకలు నిర్వ హిస్తారు. సంగీతం, నృత్యాలు పండుగ వాతావరణాన్ని మరింత ప్రతి సంవత్సరం ఉత్సాహంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి, ఉ పాధ్యాయులు జ్యోతి, అనిత, సునీత, ఆస్మా, సనా, యాస్మిన్, మమత, పాఠశాల సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా బలపడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శ్రీగణేష్

- మైనారిటీ మహిళలకు 200 కుట్టు మిషన్లు మంజూరు





**బోయినపల్లి, మార్చి 3 (ప్రజా జ్యోతి):** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మైనారిటీ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ముస్లిం మైనారిటీ సోదరీమణులకు మంజూరు చేసిన కుట్టు మిషన్ల పథకంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి 200 కుట్టు మిషన్లు మంజూరు చేయించామని వెల్లడించారు. వార్డు 1 బోయిన్‌పల్లి, కడక్‌పూర్, పెన్షన్ లైన్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కుట్టు మిషన్లు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఐకమత్యంగా కష్టపడి వ్యాపార రంగంలో ఎదగాలని, వారి ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం తరపునే కాకుండా వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని సూచించారు.

## అల్వాల్‌లో చిన్నారుల హోలీ సంబరాలు

### అందరిని ఆకట్టుకున్నాయి

**అల్వాల్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి) :** అల్వాల్ ప్రాంతంలో హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు రంగులతో సందడి చేశారు. ఉదయం నుంచే కాలనీలలో పిల్లలు గులాల్ రంగులు చల్లుకుంటూ, నీటి తుపాకులతో ఆడుకుంటూ ఆనందంగా గడిపారు. పిల్లల కేరింతలు, నవ్వులు మధ్య ప్రాంతం మొత్తం హోలీ సంబరాలతో కళకళలాడింది. కొంతమంది తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి పండుగలో పాల్గొన్నారు. సహజ రంగులను మాత్రమే ఉపయోగిస్తూ, భద్రతా జాగ్రత్తలు పాటించడం విశేషం.

## చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షణ

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :** చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలోని తులసి డాక్టర్ బూచి రెడ్డి వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్‌లో ఉన్న శాంక్షన్ కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ కాపీలో ఉన్న అన్ని అంశాలను పరిగణంలోకి తీసుకోవాలని రోడ్డు నిర్మాణ సమయంలో ఖచ్చితంగా 4.5 మీటర్ల వెడల్పుని రోడ్డు నిర్మాణం చేయాలని, అవకాశం లేని సందర్భాన రోడ్డు పొడవును పెంచాలని అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాలనీ వాసులకు రోడ్డు నిర్మాణ సమయాన ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా, త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని వారు అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ సీనియర్ నాయకులు కోకొండ జగన్, తిరుపతి యాదవ్,ఏదుల్ల కొండల్ రెడ్డి, వంజరి నర్సింగ్ రావు, పండ్ల కిషన్, బంటి గౌడ్ ముద్దం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్,బాలు రవి,సురేష్, బస్తి వాసులు యాదమ్మ, కృప,శ్రీకాంత్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌కు రూ.13.30 కోట్ల నిధులు మంజూరు



**ఉప్పల్ మార్చి 3 ప్రజా జ్యోతి :** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వివిధ రకాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కృషి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి భగాయత్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతూ వస్తున్నారు. 1) రూ.3 కోట్ల 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు 2) రూ.9 కోట్ల 80 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు.

## పరిగి పట్టణంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు





**పరిగి, మార్చి 03 (ప్రజా జ్యోతి):** రంగుల హోలీ పండుగను పరిగి పట్టణంలో యువకులు, పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి సంప్రదాయబద్ధంగా బాలాజీ నగర్, మల్కాపూర్ తోపాటు పలు కాలనీలలో కాముని దహనం కార్యక్రమాన్ని నిర్వహించగా, మంగళవారం ఉదయం నుంచే పట్టణం మొత్తం రంగుల సందడితో కళకళలాడింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు ఇలా ప్రతి వయస్సు వారూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రధాన వీధులు, కాలనీలు రంగుల మేళవింపుతో నిండిపోయాయి. అయ్యప్ప కాలనీలో యువత ప్రత్యేకంగా ఆటపాటలతో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. చిన్నారులు పిచికారీలతో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పెద్దలు పరస్పరం పలకరించుకుని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందాలని ఆకాంక్షిస్తూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను ఈసారి కూడా పరిగి పట్టణ ప్రజలు సఖ్యతతో, సామరస్యంతో జరుపుకోవడం విశేషం. రంగుల హోలీ పండుగ పరిగి పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## కౌలు రైతుకు కన్నీరు మిగిల్చిన ప్రకృతి

- చేతికి వచ్చిన జొన్న పంట అగ్నికి ఆహుతి
- ఎకరాకు రూ 12వేల ఒప్పందం
- 8 ఎకరాల విస్తీర్ణంలో జొన్న పంట సాగు
- ఆరు ఎకరాలు ఖాళీ భూడిదై పోయింది
- అగ్నిమాపక దళం రాకతో మిగిలింది రెండు ఎకరాలే
- పెట్టిన పెట్టుబడి పాయె అప్పులు మిగిల్చే!
- ఊహించని షాక్ ఇచ్చిన ప్రకృతి
- ఎవరికి చెప్పుకోవాలో ఏమి చేయాలో ఆందోళనలో కౌలు రైతు







**తాండూరు మార్చ్ 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో ఓ రైతు అదే గ్రామానికి చెందిన కరణం లీలావతి కి చెందిన ఎనిమిది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. అప్పు చేసి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడు కౌలు రైతు కుర్వ మల్లేశం అంతలోనే ప్రకృతి కన్నెర్ర చేసింది. సొంత వ్యవసాయ భూమి లేకపోవడంతో వ్యవసాయం పై ఉన్న ఆశతో భూమిని కౌలుకు తీసుకొని పంటను సాగు చేశాడు. ఎకరానికి రూ.12, ఒప్పందంతో సాగుచేసిన ఆ పొలంలో కంది పంట సాగు చేశాడు. అధిక వర్షపాతంతో వేసిన కంది పంట ఆదిలోనే అంతమైపోయింది. వేసిన పంట పాడైపోయినప్పటికీ లో లోపల కుమిలిపోతూ మరో సారి వ్యవసాయంపై ఆశలు పెట్టుకున్న ఆ కౌలు రైతు కౌలుకు తీసుకున్న ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో జొన్న పంట సాగు చేశాడు. వారం రోజులలో చేతికొస్తుంది అనుకునే ఆ రోజు కోసం ఎదురు చూసే లోపే చేతికొచ్చిన పంట కాళీ బూడిదైపోయింది. వివరాల్లోకి వెళితే తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన కురువ మల్లేశం అదే గ్రామానికి చెందిన కరణం లీలావతికి చెందిన 8 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంట సాగు చేశాడు. ఉన్నట్లుండి మంగళవారం రోజు జొన్న పంట పొలానికి ప్రమాదవశత్తు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానిక ప్రజలు ఆ రైతుకు సమాచారం ఇవ్వడంతో జొన్న పంట లో మంటలు చెలరేగి పోతున్న క్రమంలో ఆర్పె ప్రయత్నం చేసిన ఏమాత్రం ఫలితం లేకపోయింది. తాండూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన అక్కడికి చేరుకున్న అగ్నిమాపక దళం మంటలను అదుపులోకి తీసుకురావడం కోసం నానా విధాలా ప్రయత్నాలు చేశారు. 8 ఎకరాల విస్తీర్ణంలో అప్పటికే ఆరు ఎకరాల జొన్న పంట ఖాళీ బూడిదైపోయింది ఇక మిగిలింది రెండు ఎకరాలే. అగ్నిమాపక సిబ్బంది రాకపోయింటే ఆ రెండు ఎకరాలు కూడా కాలి బూడిదైపోయేదని స్థానిక ప్రజలు చెప్తున్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో రెండు సార్లు పంట నష్టపోవడంతో పాటు ఆర్థికంగా అప్పుల ఊబిలో ఇరుక్కుపోయిన ఆ కౌలు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మైనంపల్లి మార్గదర్శకత్వంతో వెంకన్న కాలనీలో 39 లక్షలతో సీసీ రోడ్ల పనుల ప్రారంభం





- మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ వెంకన్న కాలనీ రోడ్ నంబర్లు 2, 3, 5లలో ?39 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అల్వాల్-–కొంపల్లి రోడ్డుకు కలుపుతున్న కీలక మార్గంగా ఉన్న ఈ కాలనీ పూర్తిగా నివాసాలతో నిండి ఉంది. కాలనీ పార్కును పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు గారి నిరంతర మార్గదర్శకత్వం, సూచనలు మరియు ఫాలోఅప్ వల్ల ఈ పనులకు అనుమతులు లభించాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని (ఆర్డబ్ల్యూఏ) ప్రతినిధులు. కాలనీ అధ్యక్షుడు కె. సందీప్ రెడ్డి, యెల్లా రెడ్డి, శశిధర్ రెడ్డి, రవీందర్, కొండల్ రెడ్డి, భూషణ్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, వినయ్, సాయి, సునీల్ శర్మ, బీజేపీ సీనియర్ నాయకురాలు మొయ్యి సుజాత, పద్మ, లావణ్య, సుప్రియా, సారిత, సాంధ్య, రాజిత, శకుంతల, రాధ, స్వర్ణలత తదితరులు వీక్షించారు. అనంతరం స్థానికుల అభ్యర్థనపై సాయి సూర్య ఎన్‌క్లేవ్ మరియు సాయి రెడ్డి నగర్ ప్రాంతాలను సందర్శించి పెండింగ్ సీసీ రోడ్ల పనులను పరిశీలించి, అవసరమైన అనుమతులు త్వరలోనే పొందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లడ్డూ రెడ్డి, సంపత్ యాదవ్, స్వామి, రఘురావు, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకటేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం చైర్మన్‌గా చిల్కం బిక్షపతి





**తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడి కోసం సొసైటీ అధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో చిల్కం బిక్షపతి,సప్పిడి రమేష్‌లు పోటీలలో నిలిచారు. ఈ పోటీలలో సొసైటీలో ఉన్న 93మంది సభ్యులు తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఈ ఎన్నికలలో సప్పిడి రమేష్‌పై చిల్కం బిక్షపతి విజయం సాధించి ముదిరాజ్ సొసైటి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు,ముదిరాజ్ సంఘం సభ్యులు మంగళవారం చిల్కం బిక్షపతిని శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిల్కం బిక్షపతి మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి సొసైటీ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముదిరాజ్ సంఘాలను అన్ని గ్రామాల్లో బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేసే దిశగా అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. ముదిరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్,శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తిక్కల యాదయ్య ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు చిల్కం పకీర,చిల్కం శేఖర్,సప్పిడి మహేష్,సప్పిడి యాదయ్య,సప్పిడి రమేష్, అంజనేయులు,మహేష్,తిక్కల శంకర్, జంగయ్య, శివ, నవీన్, రమేష్, వెంకటేష్, రాజశేఖర్, ఆంజనేయులు, కుమార్ తదితరులు ఉన్నారు...

## జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పాటు

ఎంపీ ఈటల రాజేందర్..



**కుషాయిగూడ, మార్చి 3 (ప్రజాజ్యోతి) :** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నూతన కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించారు. తెలంగాణలో జర్నలిస్టులు, వారి కుటుంబాల అభ్యున్నతికి సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి హోళీ శుభాకాంక్షలు వెల్లువ



**మేడ్చల్, మార్చి 3 (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మంగళవారం మేడ్చల్ మండలంలోని పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాధపూర్వకంగా కలిశారు. హోలీ పండుగను పురస్కరించుకొని బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మల్లా రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక, అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక హోలీ పండుగ అని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ రంగుల హోలీ రాష్ట్ర ప్రజల జీవితాల్లో సంబరమాయంగా కావాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. మల్లారెడ్డి ని కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ శాఖ మాజీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఎంబీబీఎస్ చెక్కుల పంపిణీ





**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు నివాసంలో 7 గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎంబీబీఎస్ చెక్కులు అందజేయడం జరిగింది. హరీష్ రావు తన్నీరు అభినందనలు తెలియజేస్తూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులకు చెక్కులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇది కేవలం దానంగా కాకుండా భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడిగా భావించాల్సిన అంశమని ఆయన తెలిపారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే ప్రతిభావంతమైన యువతను ప్రోత్సహిస్తూ విద్య ద్వారా సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల స్థాపనతో “వైట్ కోట్ విప్లవం” సాకారమైందని, దీని ద్వారా వైద్య విద్య అవకాశాలు విస్తరించి, ప్రభుత్వ వైద్య సేవలు మరింత బలోపేతం అయ్యాయని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ మహేష్ గౌడ్, వంజరి ప్రవీణ్ కరిపే పిల్లి నాగరాజు బోసాని పవన్ కుమార్ ,దయాకర్ రెడ్డి, శ్రవణ్, రఘువరన్, నాని, రాజేష్ గౌడ్, కడిగే శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన తిరుమని నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను నరేష్‌తో కట్ చేయించి ఆయనను శాలువాతో సన్మానించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి,విష్ణు గౌడ్,నరేందర్,నరేష్ తదితరులు ఉన్నారు.

## రాయికల్ లో ఘనంగా హోలీ వేడుకలు

రాయికల్, మార్చి 03 (ప్రజా జ్యోతి):
రాయికల్ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను రాయికల్ ప్రెస్ క్లబ్ జె ఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రాయికల్ పురపాలక చైర్మన్ కట్కం





రవీందర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజలు సంతోషంగా, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. పట్టణంలోని యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో కార్యక్రమం సందడిగా సాగింది.. ఇట్టి సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కలివచ్చే పలువురు సహకారం అభినందనీయం అధ్యక్షులు చింతకుంట సాయికుమార్. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడ కుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్,యచమనేని కిరణ్ రావు,,మాజీ అధ్యక్షులు వాసరి రవి మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,సభ్యులు గుర్రాల వేణు,బొంగిని శ్రీనివాస్, నాగమల్ల శ్రీకర్,వాసం లింబాద్రి,అను పురం లింబాద్రి ,కళ్లెం శ్రీనివాస్, గంగాధర సురేష్, తిగుళ్ళ గోపి,మాణిక్యం గంగాధర్,నరేష్,ఇమ్మడి విజమ్ గంట్యల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

ఎండపల్లి,మార్చి 03, (ప్రజా జ్యోతి) :
మండల వ్యాప్తంగా రంగుల పండుగ హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.చిన్న,పెద్దా అంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ,కేరింతలు కొడుతూ,ఉల్లాసంగా గడిపారు. కుటుంబ సమేతంగా హోలీ





వేడుకలు జరుపుకున్నారు,హోళి పండుగ పురస్కరించుకొని గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,అభిమానులు యువత ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి ని వారి నివాసం లో కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హోలీ పండగ ప్రజల జీవితాల్లో కొత్తదనం తీసుకురావాలని ఆకాంక్షించారు ప్రజలందరూ ఈ కార్యక్రమం లో గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,చెల్పూరి రాజేష్ , మొగిలి శేఖర్,చిలివేరి వెంకటేష్,సంద సంతోష్ ,అంతార్పుల (పంజా) సాయి,గర్మకుర్తి దిలీప్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ కల్చర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

మెట్ పల్లి, మార్చి 3(ప్రజా జ్యోతి):




ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ పర్వదినం స ంద ర ్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారాయణ,చిట్యాల అరుణ్,
సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సోగల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

వేములవాడ ,మార్చి3 :ప్రజాజ్యోతి.




రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేములవాడలో పిచ్చికుక్క బీభత్సం

వేములవాడ,మార్చి,3:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి సుమారు 25 మందికి పైగా ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు.
గాయపడిన వారిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబిస్ నిరోధక టీకాలు మరియు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు.మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని తెలిపారు. మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కల నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.

## ముస్తాబాద్‌లో పిల్లల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, మార్చ్ 3 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు రంగుల హర్షధ్వానాలతో సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచే



కాలనీలు, పాఠశాల ప్రాంగణాలు, వీధులు రంగురంగుల దృశ్యాలతో కళకళలాడాయి. పిల్లలు పరస్పరం రంగులు చల్లుకుంటూ, పిచ్కారీలతో నీటిని చిమ్ముకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పిల్లలతో కలిసి పాల్గొని పండుగకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాల్లో స్వీట్లు పంచిపెట్టి, చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ చూసినా "హోలీ హై!" అంటూ కేరింతలు వినిపించాయి. పిల్లలు సహజ రంగులు ఉపయోగించాలని, నీటిని వృథా చేయకూడదని పెద్దలు సూచించారు. శాంతి, సౌహార్ద్ర భావాలతో హోలీ జరుపుకోవాలని నిర్వాహకులు కోరారు. మొత్తానికి ముస్తాబాద్‌లో పిల్లల హోలీ సంబరాలు ఆనందోత్సాహాలతో సాగి అందరినీ అలరించాయి.

## పుష్కరాల దృష్ట్యా గోదావరి ఘాట్‌ల పరిశీలన

### సమగ్ర భద్రతా కార్యాచరణ సిద్ధం చేయాలి అధికారులకు డీసీపీ రామ్‌రెడ్డి ఆదేశాలు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 03:
రాబోయే పుష్కరాల నేపథ్యంలో గోదావరి నది తీర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు అధికంగా ఉండనున్నాయని భావిస్తూ పెద్దపల్లి ఉప పోలీసు కమిషనర్ (డీసీపీ) రామ్‌రెడ్డి ఘాట్‌లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం



చేయాలని అధికారులను ఆదేశించారు. రామగుండం సిపి అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు, గోలివాడ, గోదావరిఖని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గోదావరి వంతెన సమీపంలోని పుష్కర ఘాట్‌లను డీసీపీ పరిశీలించారు. ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకల నిర్వహణ, నిరోధక కంచెల ఏర్పాటు, గమనికా చిత్రీకరణ పరికరాల పనితీరు, రాత్రి వేళల విద్యుత్ దీపాల సౌకర్యం, వాహన నిల్వ స్థలాల ఏర్పాట్లు, రవాణా మళ్లింపులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సౌకర్యవంతంగా పుష్కర స్నానాలు ఆచరించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా నియంత్రణ కేంద్రం ఏర్పాటు, ఘాట్ పరిసరాల్లో శుభ్రత, పోలీసు బందోబస్తు బలోపేతం వంటి అంశాల్లో అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని డీసీపీ స్పష్టం చేశారు. భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో గోదావరిఖని సహాయ పోలీసు కమిషనర్ రమేష్, రామగుండం వృత్తాధికారి ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని రెండో పట్టణ వృత్తాధికారి ప్రసాద్‌రావు, అంతర్గం ఉప నిరీక్షకుడు వెంకట్ పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం

చొప్పదండి ,మార్చి3( ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందినభూసారపు సత్తయ్య(56) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు రామకృష్ణ సేవాస



మితిని ఆర్థిక సహాయం కోరగా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య కూతురు మచ్చ సౌమ్య-వినయ్ ప్రసాద్ (హైదరాబాద్) రు.5000 వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సేవాసమితి కార్యవర్గ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

ఇల్లంతకుంట మార్చ్ 3(ప్రజా జ్యోతి)
ఇల్లంతకుంట మండల ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రంగుల పండుగ హోలీ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్



సభ్యులు పాల్గొని పరస్పరం రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని, సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. పాత్రికేయులు సమాజానికి అద్దంలాంటి వారు అని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల ఉమ్మడి ప్రెస్ క్లబ్ తరపున మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సఖ్యత, శాంతి, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు.

## ముస్తాబాద్ లోఘనంగా హోలీ సంబరాలు

ముస్తాబాద్, మార్చ్ 3 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ పట్టణంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా యువత, పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకు



న్నారు. వీధులన్నీ రంగులతో కళకళలాడగా, పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. డీజే సంగీతం, నృత్యాలు, ఆటపాటలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, నిర్వాహకులు భద్రతా చర్యలు తీసుకుని సంబరాలను సజావుగా నిర్వహించారు. పెద్దలు, యువకులు కలిసి పాల్గొనడం ద్వారా ఐక్యతను చాటిచెప్పారు. మొత్తం మీద హోలీ సంబరాలు ఆనందం, స్నేహభావం, సామరస్యానికి ప్రతీకగా విజయవంతంగా ముగిశాయి.

## వేములవాడలో శివకళ్యాణోత్సవాల ఏర్పాట్లపై ఈవో సమీక్ష సమావేశం

వేములవాడ,మార్చి,3:ప్రజాజ్యోతి.
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరగబోయే స్వామివారి శివకళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆలయ అర్చకులు, ఉద్యోగులు మరియు సంబంధిత విభాగాల



సిబ్బందితో కలిసి ఈరోజు తన చాంబర్లో సమీక్ష స మావేశ ం నిర ్వహించారు. ఉ త ్సవాల స మ య ంలో ఆ ల యానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఈవో ఆదేశించారు. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో దర్శన ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయం, తాగునీరు, పారిశుధ్య పనులు,విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శివకళ్యాణోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఈవో రమాదేవి స్పష్టం చేశారు.

## శ్రీ వేణుగోపాల స్వామి జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

ఎండపల్లి,మార్చి 03, ప్రజా జ్యోతి ;
మండలంలోని గుల్లకోటలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగే రథోత్సవానికి, ఆలయ పరిసరాల్లో చుట్టూ మట్టిని పోయించి,మరమ్మత్తు పనులు చేపట్టి లెవెలింగ్ ట్రాక్టర్ తో సమానంగా ఆలయ పరిసర



ప్రాంతాల్లో పనులు చేయిస్తూ, అలాగే,ఎడ్లబండ్ల పోటీలకు వచ్చే, భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తుగా గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లు చేయిస్తున్నారు ,ఆలయ కమిటీ చైర్మన్ బిసగోని సత్యం గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గం,సమన్వయంతో పని చేసి భక్తులు,ప్రజల సహకారంతో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి

రాయికల్, మార్చి 03 (ప్రజా జ్యోతి)
అల్లీపూర్ గ్రామంలో మంగళవారం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినయ్ కుమార్ కుటుంబాన్ని, అలాగే దోసరపు జనార్ధన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి



యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్ కుమార్, 13వ వార్డ్ మెంబెర్ వనిత, ఎంబారి రమేష్, అత్తినేని గంగారెడ్డి, మోర శివ, వినోద్, పోతు శ్రీను, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

కథలాపూర్, మార్చి 3(ప్రజాజ్యోతి):
మండలంలోని తక్కళ్ళపెల్లి గ్రామంలోని శ్రీఆండాళ్ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం



మంగళవారం వైభవంగా జరిగింది. రథోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారి మేలుకొలుపు, నిత్యఆరాధన, వ్రతహోమం, వ్రత బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్ర మాన్ని గ్రామంలోని పురవీధులలో నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి గోవిందా, గోవిందా నామస్మరణతో భక్తులు రథం వెంటనడిచారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామంలో వినూత్నంగా హోలీ సంబరాలు

రాయికల్, మార్చి 3 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో హోలీ పండుగను వినూత్నంగా సంబరాలు చేసుకున్న మందుల అంజి . ప్రతి



సంవత్సరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకునే హోలీ పండుగను ఈసారి యువత ప్రత్యేకంగా ప్లాన్ చేసి అంజి వాటర్ స్ప్రే విధానంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా గ్రామంలో గ్రామ యువత సమన్వయంతో ఏర్పాటు చేసిన వాటర్ స్ప్రే యంత్రాల ద్వారా రంగురంగుల నీటిని పిచికారీ చేస్తూ హోలీ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువకులు, పెద్దలు అందరూ ఒకేచోట చేరి పరస్పరం రంగులు చల్లుకుంటూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా సహజ రంగులు మాత్రమే ఉపయోగించడం విశేషం. అలాగే గ్రామ పెద్దల సూచనల మేరకు ఎలాంటి అనవసర ఘటనలు జరగకుండా క్రమశిక్షణతో సంబరాలు నిర్వహించారు. గ్రామంలో ఐక్యతకు, స్నేహభావానికి ప్రతీకగా నిలిచిన ఈ హోలీ సంబరాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

## యాదాద్రి ఆలయ ఈఓ భవానీ శంకర్‌ను అభినందించిన విశ్రాంత ఉద్యోగులు



**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగులు ఆలయ ఈఓ భవానీ శంకర్ ను కలసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. మంగళవారం యాదాద్రి వెళ్ళిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు అక్కడ దేవాలయ ఈఓ గా పనిచేస్తున్న సత్తుపల్లి ప్రాంతానికి చెందిన భవాని శంకర్ ను ఆలయ సందర్శన అనంతరం, మర్యాదపూర్వకంగా కలిసారు. ఆలయ అభివృద్ధి, భక్తుల కొరకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని అభినందనలు తెలిపారు. సత్తుపల్లి ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందిన తొలి వ్యక్తిగా భవానీ శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసిన ఆదిశ్యామకృష్ణ, మధుసూదన రాజు దంపతులను ఆలయ ప్రాంగణంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కేశవరెడ్డి, మోహన్ రెడ్డి, సోమిరెడ్డి. డి.కృష్ణయ్య, కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు





**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** పట్టణము, పల్లె ,చిన్న, పెద్ద, మహిళలు ,పురుషులు, వృద్ధులు తేడా లేకుండా వీధులలో రంగులతో, డాన్సులు, కేరింతలతో హోలీ సంబరాలు మంగళవారం నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు వెంకటేశ్వర రెసిడెన్సిలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఉదయం నుంచి చిన్నారులు తమకు అందుబాటులో ఉన్న రంగులను, పూలను, రంగులను స్ప్రే చేసే గన్నులతో రోడ్లన్నీ కలియ తిరుగుతూ , పెద్దలకు నమస్కరించి హోలీ వేడుకల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించి సంబరాలు నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగు నీళ్లు,పువ్వులు చల్లుకుంటూ రంగులను స్నేహితులకు పులుముతూ ప్రేమానురాగాలతో, ఆనందోత్సవాలు, కేరింతలతో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. విష్ణుమూర్తి భక్తుడైన ప్రహ్లాదుని అంతమొందించాలని హోలికా అనే రాక్షసి ప్రహ్లాదునితో కలసి అగ్ని ప్రవేశం చేస్తుంది. భక్తులను రక్షించే శ్రీమన్నారాయణుడు ప్రహ్లాదని రక్షించి హోలికా అగ్నికి ఆహుతి అయ్యేవిధంగా దుష్ట శిక్షణ శిష్టరక్షణ చేస్తారు. చెడుపై మంచి విజయం సాధించిన రోజని ప్రజల్లో నమ్మకం. హోళిక అనే రాక్షసి అగ్నికి ఆహుతి అవడంతో ప్రజలందరూ సంతోషంగా పగలు రంగులు ,పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకొని ప్రేమానురాగాలతో హోలీ పండుగను జరుపుకొని, రాత్రి హోలీకా దహనకాండ నిర్వహించడం పూర్వకాలం నుంచి ఆనవాయితీగా వస్తూ ఉంది. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, శ్రావణి, సంధ్య,శ్రీరామ్,శైలజ, చైతన్య, జ్ఞాప్తిక, రోహిత్, వెంకట దీపు, జతిన్, తేజస్విని, సుదీక్ష, సంజిత్, మనస్విత, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవానికి వైద్యం అందించిన విజయ్

– మానవత్వానికి నిదర్శనం లక్ష్మీకాంతారావు




**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** మానవత్వానికి నిదర్శనంగా,పద్మనాభుని లక్ష్మీకాంతారావు కాగా, ప్రాణాపాయస్థితిలో ఉన్న మూగ జీవానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన విజయ్ కుమార్ సమాజంలో నిలువెత్తుగా, నిదర్శనంగా నిలిచారు. వివరాలు ఇలా... కాకర్లపల్లి రోడ్ లో గల పద్మనాభుని లక్ష్మీకాంతారావు కిరాణా షాపులో సోమవారం సాయంత్రం చిన్న వానరం పిల్ల కరెంట్ షాక్ గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుచున్నది. గమనించిన కిరణా షాప్ యజమాని దానిని తన గదిలోకి తీసుకొచ్చి,క్రింద మ్యాట్ వేసి, దానికి కొంచెం ఆహారం ఏర్పాటు చేశారు. తెల్లవారి గమనించిన కాంతారావు వానరం ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో,వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ చేపల విజయ్ కుమార్ కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన విజయ్ వానరానికి వైద్యం అందించి, ఆహారాన్ని అందించి,ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినారు. మూగ జీవానికి ఉచితంగా వైద్యం అందించి ప్రాణాలు కాపాడడం పట్ల పలువురు వారిని అభినందించారు. నాకెందుకులే అని అనుకుంటే ఆ మూగజీవ ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. ఇద్దరు వ్యక్తులు కలిసి చేసిన పనికి ఒక ప్రాణాన్ని నిలబెట్టిన వారు అయినారు. ఏది ఏమైనా మానవత్వం బ్రతికే ఉన్నది అనటానికి ఇదే నిదర్శనం.

## భద్రాద్రి ఆలయాల మూసివేత

– గ్రహణం అనంతరం శాస్త్రోక్తంగా శుద్ధి, సంప్రోక్షణ

– రాత్రి నుంచి భక్తులకు దర్శనం



**భద్రాచలం కల్చరల్ , మార్చి 3 (ప్రజా జ్యోతి):** పాక్షిక చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంను మంగళవారం తాత్కాలికంగా మూసివేశారు. ఆలయ ఆగమశాస్త్ర నియమావళి ప్రకారం ఉదయం 8.30 గంటలకు స్వామివారి గర్భగుడి మరియు ప్రధాన ద్వారాలకు ద్వారబంధనం నిర్వహించారు. గ్రహణం సమయంలో ఆలయంలో నిత్యార్చనలు, దర్శనాలు నిలిపివేశారు. దేవస్థానం అధికారులు ముందస్తుగా ఈ విషయాన్ని ప్రకటించడంతో భక్తులు సహకరించారు. చంద్రగ్రహణం ముగిసిన అనంతరం సాయంత్రం 7 గంటలకు ఆలయ ద్వారాలను తిరిగి తెరిచారు. ఆ తరువాత శాస్త్రోక్తంగా ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, శాంతి హోమాలు నిర్వహించారు. మేళతాళాల నడుమ పవిత్ర గోదావరి నది నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన తీర్థజలంతో ఆలయ ప్రాంగణం మరియు గర్భగుడికి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. అనంతరం రాత్రి 8.39 గంటల నుంచి భక్తులకు యథావిధిగా స్వామివారి దర్శనానికి అనుమతి కల్పించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భద్రాద్రి ప్రధాన ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లోని అనుబంధ దేవాలయాలు మరియు ఇతర ఉపాలయాల్లో కూడా శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రహణం ప్రభావం నివారణార్థం ఆలయ ఆగమ విధానాల ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు పునఃప్రారంభించబడినట్లు అధికారులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రహణం అనంతరం దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి, క్యూలైన్లను సమర్ధవంతంగా నిర్వహించినట్లు దేవస్థానం వర్గాలు వెల్లడించాయి.

## ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

– ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



**నేలకొండపల్లి, మార్చి 3 ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడారు..... ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు. 2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు. ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు,పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## విధితో పోరాడుతున్న "కార్యదర్శి "

కన్నీరుపెడుతున్న గుండెచప్పుడు – ప్రభుత్వ సేవకురాలికి పెద్ద కష్టం

– గుండె చికిత్సకు రూ.20 లక్షల అవసరం – మనసున్నవారి చేయూత కోసం మౌన విన్నపం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 03, ప్రజా జ్యోతి:** విధి ఆడిన వింత నాటకంలో ఒక నిండు ప్రాణం విలవిలలాడుతోంది. కన్నవారిని కోల్పోయిన పుట్టెడు దుఃఖం ఒకవైపు.. ప్రాణాంతక వ్యాధి చేస్తున్న దాడి మరోవైపు. బ్రతకాలన్న తపన ఉన్నా, అందుకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక దుమ్ముగూడెం మండలం దంతెనం గ్రామ పంచాయతీ కార్యదర్శి బెక్కంటి మాధవి పరిస్థితి ప్రస్తుతం అత్యంత దయనీయంగా మారింది.

**చితికిపోయిన కుటుంబం**

మాధవి తండ్రి బెక్కంటి శ్రీనివాస్ ( మండల పరిషత్ అభివృద్ధి అధికారి) నీతి నిజాయితీ గల అధికారిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, ఇతరులకు పూచీకత్తు సంతకాలు పెట్టడం వల్ల వచ్చిన ఆర్థిక ఇబ్బందులు ఆయనను కుంగదీశాయి. ఆ ఒత్తిడిలోనే ఆయన భార్య 2024 జూలై 25న మెదడు పక్షవాతంతో మరణించగా, ఆ విషాదాన్ని తట్టుకోలేక సరిగ్గా పదమూడు రోజుల వ్యవధిలోనే శ్రీనివాస్ కూడా కన్నుమూశారు. తల్లిదండ్రుల వైద్యం కోసం మాధవి తన వద్ద ఉన్న నగలు, పొదుపు మొత్తాన్ని పూర్తిగా ఖర్చు చేశారు.

**మృత్యువుతో పోరాటం**

తల్లిదండ్రుల మరణ వేదన నుండి కోలుకోకముందే మాధవికి తీవ్రమైన ఆయాసం మొదలైంది. పరీక్షించిన హైదరాబాదు వైద్యులు ఆమెకు 'గుండె కవాటాల వ్యాధి' ఉందని, గుండెలోని మూడు కవాటాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తేల్చారు. తక్షణమే శస్త్రచికిత్స చేసి మూడు జంతు సంబంధిత కవాటాలు వేయకపోతే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు.

**నిధులు లేక ఆగుతున్న శ్వాస**

ఈ శస్త్రచికిత్సకు సుమారు రూ. 20 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే సర్వస్వం కోల్పోయిన మాధవి వద్ద ఇప్పుడు చిల్లిగవ్వ కూడా లేదు. అటు అనారోగ్యం వల్ల విధులకు హాజరు కాలేకపోవడంతో జీతం కూడా అందడం లేదు. ఆత్మాభిమానం అడ్డు వస్తున్నా, ఊపిరి తీసుకోవడమే నరకంగా మారడంతో ఆమె సమాజం వైపు దీనంగా చూస్తున్నారు.

**మనవంతు చేయూతనిద్దాం**

ఒక ప్రభుత్వ ఉద్యోగిగా పదిమందికి సేవ చేసిన మాధవి, నేడు తన ప్రాణం కోసం పోరాడుతోంది. తోటి పంచాయతీ కార్యదర్శులు తమ వంతు సాయం చేస్తున్నప్పటికీ, శస్త్రచికిత్స మొత్తానికి అది సరిపోవడం లేదు. ఉదారహృదయులు స్పందించి ఆమెను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఆర్థిక సాయం చేసే వారు 9398516470 (పి. శ్రీనివాసరావు) సంప్రదించవచ్చని అభ్యర్థిస్తున్నారు.



## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

– రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్





**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులు అందరి కి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోను సందర్శించి డిపో అభివృద్ధికై,ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత తో పాటు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ముందున్న కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ముందుగా సత్తుపల్లి బస్టాండ్ పరిశీలించారు. డిపో అత్యధిక ఆదాయం సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు. పలువురు కండక్టర్ల తో ఆయన మాట్లాడుతూ, వారు విధులు నిర్వహించే రూట్లలో వస్తున్న ఆదాయంపై ఆయన చర్చించారు. అదేవిధంగా గ్యారేజీలని బస్సులను పరిశీలించారు. నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా,గ్యారేజీ లోని ఉద్యోగులతో సమావేశమై ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సందర్భంగా ఉద్యోగులను కోరారు. అనంతరం హెయిర్ బస్ ఓనర్ ల తో సమావేశం ఏర్పాటు చేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రీజియన్ పరిధిలో అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఖమ్మం రీజనల్ ఆఫీస్ సిఐ శ్రీనివాస్,ఎం ఎఫ్ చక్రవర్తి,డిపో ఏడీసీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువత క్రీడాకారులుగా ఎదగాలి

– చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యాక్షుడు రాధాకృష్ణమూర్తి







**నేలకొండపల్లి, మార్చి 3 ప్రజా జ్యోతి :** యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టు ను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని. పేర్కొన్నారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహాకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలనిఆకాంక్షించారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. యువత మొత్తం కు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు కు సహకరించిన రాధాకృష్ణమూర్తి ని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

## మంచి నీటి సమస్య పరిష్కరించిన భీమవరం సర్పంచ్



**వేంసూరు మార్చి 3 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలం భీమవరం గ్రామంలో సర్పంచ్ వంట్లా రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు భీమవరంలోనే ఎస్సీ కాలనీలో ఉప్పునూరు భాస్కరరావు ఇంటి వద్ద ఉన్న హ్యాండ్ బోర్ రిపేర్ చేయించడం జరిగింది. అక్కడి కాలనీ వాసులు మాకు మంచి నీళ్లు ఇబ్బంది ఉందని సర్పంచ్ కు తెలియజేయగానే హ్యాండ్ బోర్ రిపేర్ చేయించారు ప్రజా సమస్య పరిస్కారం చేస్తున్న సర్పంచ్ రమేష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రాచలంలో హోలీ సంబురాలు




**భద్రాచలం, మార్చి 3,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో హోలీ సంబరాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, లంబాడీ కాలనీ, తాతగుడి సెంటర్, రాజవీధి, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు తదితర ప్రాంతాల్లో పిల్లలు, యువకులు, ఉద్యోగస్తులు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో ఆనందంగా గడిపారు. అలాగే భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్డీ మెడికల్స్ ఎదుట హోలీ సంబరాలు నిర్వహించారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, మార్చి 3,ప్రజాజ్యోతి :** 2026–27 విద్యా సంవత్సరంకు గాను కిన్నెరసాని, కచనపల్లి బాలుర, బాలికల పాఠశాలలు, వాటర్ స్పోర్ట్ అకాడమీ హైదరాబాద్‌లోని పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. ఈ ప్రవేశాలకు ఈ నెల 16 నుంచి 18 వరకు , 28, నుంచి 30 వరకు ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆగస్టు 31 2026 నాటికి 11 సంవత్సరాలు నిండిన వారు తగిన దృవీకరణ పత్రాలతో కొత్తగూడెం జిల్లాకు చెందిన వారు కిన్నెరసాని క్రీడా పాఠశాలలో, ఖమ్మం జిల్లాకు చెందిన వారు ఉసిరికాయలపల్లి ఆశ్రమ ఉన్నతపాఠశాలలో సంప్రదించాలని కోరారు. జిల్లాస్థాయి ఎంపికలు ఈ నెల 16 నుంచి 18 వరకు, తుది ఎంపికలు బ్యాటరీ టెస్టు 28 నుంచి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన వారికి 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం కిన్నెరసాని, ఉసిరికాయలపల్లి పాఠశాలల్లో సంప్రదించాలని కోరారు.



